www.prajavinikidi.com

RNI.No :TELTEL/2023/85745

# ప్రజా వినికిడి

మా అక్షరం-మీ ఆయుధం

తెలుగు దినపత్రిక

విలేకరులు కావలెను

తెలంగాణ, ఆంధ్ర రాష్ట్ర వ్యాప్తంగా వెలువడుచున్న

ప్రజా వినికిడి
మా అక్షరం-మీ ఆయుధం
తెలుగు దినపత్రిక

తెలుగు దినపత్రిక నందు పనిచేయుటకు

జర్నలిజంపై ఆసక్తి కలిగిన విలేఖరులు కావలెను

ఆసక్తి గలవారు సంప్రదించండి

8978701613,7013016545

సంపుటి - 4 సంచిక -195 ఆదివారం 1 నవంబర్ 2026 ఎడిటర్ : మారేపల్లి అశోక్ పేజిలు 8 వెల - 3/- 01

Published From Hyderabad : Cerculated in Hyderabad Rangareddy,Nalgonda,Khammam,Warangal,Mahaboobnagar,Medak and All Distircts

# ఎలక్ట్రానిక్స్ తయారీ కేంద్రంగా తెలంగాణ

## తయారీ రంగంలో 7.7 శాతం వృద్ధి: మంత్రి దుద్దిళ్ల

'మివీ' మ్యాన్యుఫ్యాక్చరింగ్ ఫెసిలిటీ ప్రారంభోత్సవం -యువతకు ఉపాధి కల్పించాలి: ఏపీ ఎమ్మెల్యే ధూళిపాళ్ల

**మహేశ్వరంఅక్టోబర్ 31,(ప్రజావినికిడి):** ఎలక్ట్రానిక్స్ తయారీ కేంద్రంగా తెలంగాణను తీర్చిదిద్దుతామని మంత్రి శ్రీధర్‌బాబు పేర్కొన్నారు. రంగారెడ్డి జిల్లా తుక్కుగూడలోని ఈ-సిటీలో రూ.200 కోట్లతో ఏర్పాటు చేసిన మివీ (ఎంఐవీఐ) నూతన మ్యానుఫ్యాక్చరింగ్ ఫెసిలిటీ కేంద్రాన్ని మంత్రి ప్రారంభించారు. హైదరాబాద్‌కు చెందిన మివీ సంస్థ ఇయర్‌బడ్స్, హెడ్‌ఫోన్స్, స్పీకర్లు, సౌండ్‌బార్లు తదితర ఆడియో ఉత్పత్తులను తయారు చేస్తోంది. తాజాగా వన్ 5జీ స్మార్ట్ ఫోన్‌తో మొబైల్ తయారీ రంగంలోకి మివీ అడుగు పెట్టింది. ఈ కేంద్రాన్ని ప్రారంభించిన తర్వాత మంత్రి శ్రీధర్‌బాబు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం తయారీ రంగానికి అత్యంత ప్రాధాన్యమిస్తోందన్నారు. భవిష్యత్తు సవాళ్లను అవకాశాలుగా మలుచుకునేలా టెక్నాలజీ, ఇన్నోవేషన్, మ్యానుఫ్యాక్చరింగ్ రంగాలను అనుసంధానిస్తూ కాంప్రహెన్సివ్ ఇండస్ట్రియల్ ఎకో సిస్టమ్‌ను అభివృద్ధి చేస్తున్నట్లు తెలిపారు. మివీ ఫెసిలిటీ యూనిట్‌లో ప్రత్యక్షంగా, పరోక్షంగా 2,500 మందికి ఉపాధి లభించనుందని పేర్కొన్నారు. కాగా, పెట్టుబడిదారులకు తెలంగాణ ప్రభుత్వం అన్ని విధాలా సహకరిస్తుందని, ప్రపంచస్థాయి పారిశ్రామికవేత్తలు ఈ అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని ఏపీకి చెందిన ఎమ్మెల్యే ధూళిపాళ్ల నరేంద్ర అన్నారు. స్థానిక యువతకు ఉపాధి అవకాశాలు కల్పించే విధంగా పారిశ్రామికవేత్తలు ప్రత్యేక చొరవ చూపాలని కోరారు



## కాంగ్రెస్ హయాంలో పటేల్‌కు గౌరవం దక్కలేదు..

**అమిత్ షా తీవ్ర ఆరోపణలు**

ప్రజల జ్ఞాపకాల నుంచి పటేల్ ను చెరిపేసేందుకు కాంగ్రెస్ ప్రయత్నించిందని ఆరోపణ

దేశ సమైక్యతకు పటేల్ కృషి చేశారన్న అమిత్ షా

అవిభాజ్య భారతనిర్మాణానికి పునాది వేశారని వ్యాఖ్య

## ఈ ముప్పునూ ఎదుర్కోవాలి!

ఉపగ్రహ చిత్రాలతో ప్రతి 6 గంటలకూ తుఫాన్ గమనాన్ని అంచనా వేయాలి

అధికారులకు సీఎం చంద్రబాబు ఆదేశాలు

ప్రస్తుత పరిస్థితిపై ఆర్టీజీఎస్‌లో సమీక్ష





**అమరావతి,అక్టోబర్ 31,(ప్రజావినికిడి):** అర్నబ్ తుఫాను ప్రభావిత ప్రాంతాల్లో పునరుద్ధరణ పనులను వేగవంతం చేయడంతో పాటు, మరో తుఫాన్ ముప్పును ఎదుర్కొనేందుకు ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని సీఎం చంద్రబాబు అధికారులను ఆదేశించారు. సచివాలయంలోని ఆర్టీజీఎస్ నుంచి శనివారం రాష్ట్రంలో ప్రస్తుతం నెలకొన్న వాతావరణ పరిస్థితులు, అర్నబ్ తుఫాను అనంతరం చేపడుతున్న పునరుద్ధరణ పనులపై సంబంధిత **మిగతా 2లో...**

## జ్ఞానేశ్ కుమార్‌పై దేశద్రోహం కేసు పెట్టాలి

ఇండియా కూటమి ఆధ్వర్యంలో ప్రజా అభిశంసన కార్యక్రమం

సీఈసీపై ఆరు అభియోగాలు చదివి వినిపించిన ఖర్గే

**న్యూఢిల్లీ, అక్టోబర్ 31,(ప్రజావినికిడి):** ప్రధాన ఎన్నికల కమిషనర్ (సీఈసీ) జ్ఞానేశ్ కుమార్‌పై దేశద్రోహం కేసు నమోదు చేసి విచారణ జరపాలని రాజ్యసభలో ప్రతిపక్ష నేత, కాంగ్రెస్ అధ్యక్షుడు **మిగతా 2లో...**

## ప్రభుత్వ బ్యాంకును ప్రైవేటుకు అప్పగిస్తారా?

**ఐడీబీఐ డీల్‌పై కేటీఆర్ ఫైర్**

బ్యాంకు ఆస్తుల విలువను ఉద్దేశపూర్వకంగా తగ్గిస్తున్నారని ఆరోపణ

రిజర్వ్ ధర కంటే తక్కువకు బిడ్లు వస్తే నిబంధనలు మార్చడంపై ప్రశ్నలు

ఉద్యోగుల ఆందోళనలను కేంద్రం ఎందుకు పట్టించుకోవడం లేదని మండిపాటు

2లో.

## అర్నబ్ నష్టం రూ.4764 కోట్లు

**అర్నబ్ తుపాను నష్టంపై కేంద్ర బృందం సమీక్ష**

ప్రాథమికంగా రూ.4764 కోట్ల నష్టం వాటిల్లినట్లు అధికారుల వెల్లడి

విపత్తు నిర్వహణలో ఆర్టీజీఎస్, 'మన మిత్ర' పనితీరుపై కేంద్రం ప్రశంస

తుపాను ప్రభావిత ప్రాంతాల్లో కేంద్ర బృందం రెండు రోజుల పర్యటన

**అమరావతి,అక్టోబర్ 31,(ప్రజావినికిడి):** అర్నబ్ తుపాను కారణంగా ఆంధ్రప్రదేశ్‌లో జరిగిన నష్టాన్ని అంచనా వేసేందుకు కేంద్ర బృందం రాష్ట్రానికి చేరుకుంది. కేంద్ర హోం శాఖ సంయుక్త కార్యదర్శి చిత్తరంజన్ దాస్ నేతృత్వంలోని ఏడుగురు సభ్యుల బృందం సచివాలయానికి వచ్చింది. **మిగతా 2లో...**

## ఎల్‌నినోపై ముందస్తు ప్రణాళిక

**మంత్రి సీతక్క కీలక నిర్ణయం**

నాలుగు జిల్లాల్లో సింగూరు ప్రత్యామ్నాయానికి రూ.120 కోట్లు

ఇతర జిల్లాలకు ఒక్కోటి రూ.కోటి చొప్పున నిధులు

బోరుబావులు, ట్యాంకర్లతో నీటి సరఫరాకు ఏర్పాట్లు

స్థానిక నీటి వనరులను అందుబాటులో ఉంచాలని ఆదేశం

**హైదరాబాద్ అక్టోబర్ 31,(ప్రజావినికిడి):** ఎల్‌నినో ప్రభావంతో రాష్ట్రంలో తాగునీటి ఎద్దడి తలెత్తకుండా తెలంగాణ ప్రభుత్వం ముందస్తు చర్యలు చేపట్టింది. ప్రత్యామ్నాయ తాగునీటి ఏర్పాట్ల కోసం**మిగతా 2లో...**

## రాష్ట్రంలో జంగిల్ రాజ్ నడుస్తోంది..

**రాప్తాడు ఘటనే నిదర్శనం: జగన్**

**అమరావతి, అక్టోబర్ 31 ,(ప్రజావినికిడి):** ఆంధ్రప్రదేశ్‌లో శాంతిభద్రతలు పూర్తిగా క్షీణించాయని, రాష్ట్రంలో 'జంగిల్ రాజ్' నడుస్తోందని వైసీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి జగన్ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. రాప్తాడులో పదో తరగతి విద్యార్థినిపై జరిగిన కిరాతక దాడి ఘటన, టీడీపీ కూటమి పాలనలో నెలకొన్న అరాచక పరిస్థితులకు అద్దం పడుతోందని ఆయన అన్నారు. ఈ మేరకు శనివారం ఆయన ఎక్స్ వేదికగా స్పందించారు. "రాప్తాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో, తరగతి గదిలోనే ఒక విద్యార్థినిపై రంపంతో జరిగిన కిరాతక దాడి.. టీడీపీ కూటమి పాలనలో శాంతిభద్రతలు ఎంతగా విఫలమయ్యాయో స్పష్టం చేస్తోంది. ఒక ప్రభుత్వ పాఠశాలలోకి దుండగుడు స్వేచ్ఛగా ఎలా ప్రవేశించి, ఒక బాలికపై ఇంత దారుణంగా దాడి చేయగలిగాడు? విద్యాసంస్థల్లో కూడా పిల్లలకు భద్రత కల్పించడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైంది" అని జగన్ పేర్కొన్నారు. **మిగతా 2లో...**

# రాప్తాడులో రాక్షసుడు

## క్లాస్‌రూమ్‌లో విద్యార్థినిపై రంపంతో దాడి

రాప్తాడు మండలంలోని ప్రభుత్వ పాఠశాలలో ఘటన

అడ్డుకునేందుకు యత్నించిన మరో విద్యార్థినిపైనా దాడి

తీవ్రంగా గాయపడిన ఇద్దరు బాలికలకు ఆస్పత్రిలో చికిత్స

నిందితుడు.. ధర్మవరం రైల్వే స్టేషన్‌లో అరెస్ట్

ఘటనపై ముఖ్యమంత్రి చంద్రబాబు,పవన్ కళ్యాణ్ దిగ్భ్రాంతి

నిందితుడికి కఠిన శిక్ష తప్పదని హెచ్చరిక

అనంతపురం జిల్లా రాప్తాడులోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చోటుచేసుకున్న దారుణ ఘటన రాష్ట్ర వ్యాప్తంగా కలకలం రేపింది. పదో తరగతి విద్యార్థినిపై క్లాస్‌రూమ్‌లోనే విద్యుత్ రంపంతో దాడి చేసిన నిందితుడిని పోలీసులు గంటల వ్యవధిలోనే అరెస్ట్ చేశారు. ఈ దాడిలో తీవ్రంగా గాయపడిన విద్యార్థిని పరిస్థితి విషమంగా ఉంది.

2లో.

## జగన్ ఆస్తుల కేసు విచారణ ముమ్మరం..

45 డిశ్చార్జి పిటిషన్లపై విచారణ పూర్తి

డిశ్చార్జి పిటిషన్లపై దూకుడుగా విచారణ

సీబీఐ, ఈడీ కేసులపై

కొనసాగుతున్న రోజువారీ విచారణ

కేసుల భవిష్యత్తుపై సర్వత్ర ఉత్కంఠ

**అమరావతి,అక్టోబర్ 31 (జర్నలిస్ట్ వార్త):** వైసీపీ అధినేత జగన్ ఆస్తుల కేసుల విచారణలో కీలక పరిణామం చోటుచేసుకుంది. హైదరాబాద్‌లోని నాంపల్లి సీబీఐ ప్రత్యేక కోర్టు ఈ కేసుల విచారణను వేగవంతం చేసింది. ఇందులో భాగంగా **మిగతా 2లో...**

# 20 ఫెర్టిలిటీ, ఐవీఎఫ్ కేంద్రాలతో లింకులు

**యూపీ, బిహార్ తదితర రాష్ట్రాల నుంచి మహిళల అక్రమ రవాణా**

**ఒక్కసారి అండాలు తీసుకుంటామని చెప్పి రూ.30 వేలకు బేరం**

**ఆరోగ్య పరీక్షలంటూ నెలలోనే పది సార్లు సేకరణ.. 30 లక్షలకు విక్రయం**

**హైదరాబాద్ సిటీ, దిల్‌సుఖ్‌నగర్, అక్టోబర్ 31,(ప్రజావినికిడి):** పశ్చిమ బెంగాల్, ఉత్తరప్రదేశ్, మహారాష్ట్ర, బిహార్ రాష్ట్రాల నుంచి నిరుపేద మహిళలను అక్రమంగా తీసుకొచ్చి.. వారి నుంచి అండాలను సేకరించి ఫెర్టిలిటీ, ఐవీఎఫ్ కేంద్రాలకు విక్రయిస్తున్న అంతర్రాష్ట్ర ముఠా ఆట కట్టించారు మల్కాజిగిరి పోలీసులు. మొత్తం 8 మందిని అరెస్టు చేశారు. ముఠా బారి నుంచి 48మంది మహిళలను రక్షించారు. నిందితుల నుంచి హార్మోన్ ఇంజక్షన్లు, సిరంజిలు, మాత్రలు, బయోమెడికల్ వ్యర్థాలు స్వాధీనం చేసుకున్నారు. నిందితులపై మానవ అక్రమ రవాణాతోపాటు అసిస్టెడ్ రీప్రొడక్టివ్ టెక్నాలజీ (ఏఆర్‌టీ) యాక్టు-2021 కింద కేసులు నమోదు చేశారు. బేగంపేట ప్రకాశ్‌నగర్, సరూర్‌నగర్, గోపాలపురం, ఎర్రగడ్డ ప్రాంతాల్లోని పలు హాస్టళ్లలో జరుగుతున్న ఈ అక్రమ దందా వివరాలను మల్కాజిగిరి పోలీస్ కమిషనర్ సుమతి బేగంపేటలోని సీపీ క్యాంపు కార్యాలయంలో శనివారం మీడియా సమావేశం ఏర్పాటు చేసి వెల్లడించారు.

మధ్యప్రదేశ్‌లోని ఇండోర్‌కు చెందిన అమిత్ శర్మ, పశ్చిమ బెంగాల్‌కు చెందిన నికత్ పర్వీన్, సికింద్రాబాద్ రెజిమెంటల్ బజార్‌కు చెందిన రేష్మా ఖాతూన్, జెఫ్రీ ప్రదీప్, ఎస్‌కే పర్వీన్, విజయ్ భాగ్యారావు, పంకజ్ సోనీ ముఠాగా ఏర్పడ్డారు. తొలుత, పశ్చిమ బెంగాల్, యూపీ, మహారాష్ట్ర, బిహార్ రాష్ట్రాల నుంచి పేద మహిళలను గుర్తిస్తారు. ఓసారి అండాలు తీసుకుని మిమ్మల్ని మళ్లీ జాగ్రత్తగా తీసుకొస్తామని నమ్మబలుకుతారు. అందుకు ఒక్కో మహిళకు రూ.20 వేల నుంచి 30 వేల వరకు చెల్లిస్తామని చెబుతారు. అడ్వాన్స్‌గా రూ.10 వేలు ఇస్తారు. రవాణా ఖర్చులు, వసతి, భోజనం, ఇతర వసతులు కల్పిస్తామని హైదరాబాద్‌కు తీసుకొస్తున్నారు. ఒక్కసారి మాత్రమే అండాలు తీసుకుంటామని చెప్తున్న ముఠా సభ్యులు.. ఆరోగ్య పరీక్షలంటూ నమ్మించి హార్మోన్ ఇంజక్షన్లు ఇస్తున్నారు. 15 రోజుల్లో ఒక్కసారి మాత్రమే అండాలు సేకరించాల్సిన నిందితులు నెలలో పదిసార్లు సేకరిస్తున్నారు. సేకరించిన అండాలను ఒక్కోసారి రూ.3 లక్షల చొప్పున విక్రయిస్తున్నారు. మొత్తం పదిసార్లు సేకరించి.. రూ.30 లక్షలకు ఐవీఎఫ్, ఫెర్టిలిటీ కేంద్రాలకు అమ్ముకుంటున్నారు. ఒక్కో మహిళకు రూ.30 వేలు మాత్రమే ఇచ్చి.. వారి నుంచి వచ్చిన అండాలతో రూ.30 లక్షలు పిండుకుంటున్నారు.

# జ్ఞానేశ్ కుమార్‌పై దేశద్రోహం కేసు పెట్టాలి

**మొదటిపేజీ తరువాయి**

మల్లికార్జున ఖర్గే డిమాండ్ చేశారు. ఇండియా కూటమి ఆధ్వర్యంలో శనివారం న్యూఢిల్లీలోని ఖర్గే నివాసంలో నిర్వహించిన ప్రజా అభిశంసన కార్యక్రమంలో ఆయన ఈ డిమాండ్ చేశారు. లోక్‌సభ మాజీ స్పీకర్ మీరాకుమారి ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించారు.

ఈ సందర్భంగా జ్ఞానేశ్ కుమార్‌పై ఆరు ప్రధాన అభియోగాలను ఖర్గే చదివి వినిపించారు. ఎన్నికల ప్రక్రియను ప్రభావితం చేసే కుట్రకు సహకరించడం, ప్రత్యేక ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియలో 13.2 కోట్ల మంది ఓటర్ల పేర్లను ఉద్దేశపూర్వకంగా తొలగించడం, పార్లమెంటు ఆమోదం లేకుండా ఓటరు నమోదు ఫారం-6లో మార్పులు చేయడం వంటి ఆరోపణలు చేశారు.అలాగే జు=ాచీజు, జుజ×చీజు సాఫ్ట్‌వేర్ ద్వారా ఓటర్ల జాబితాపై కేంద్రీకృత నియంత్రణ సాధించడం, ఎన్నికల కమిషన్‌లోని మిగిలిన ఇద్దరు కమిషనర్లను నిర్ణయాల ప్రక్రియకు దూరంగా ఉంచడం, అధికార పక్షానికి అనుకూలంగా వ్యవహరించడం వంటి ఆరోపణలను కూడా ప్రస్తావించారు.

ప్రధాని నరేంద్ర మోడీ, కేంద్ర హోంమంత్రి అమిత్‌షా ఆదేశాల మేరకు ఎన్నికల కమిషన్ పనిచేస్తోందని ఖర్గే విమర్శించారు. ఎన్నికల సంఘం స్వతంత్రతను, రాజ్యాంగబద్ధమైన బాధ్యతలను కాపాడాల్సిన అవసరం ఉందన్నారు.

**ఓటు హక్కును హరిస్తే ఊరుకోం: రాహుల్‌లిలి**

ప్రజల ఓటు హక్కును హరించే ప్రయత్నాలను సహించబోమని లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ హెచ్చరించారు. కోట్లాది మంది ఓటర్ల పేర్లను జాబితాల నుంచి తొలగించడం ప్రజాస్వామ్య వ్యవస్థకు ప్రమాదకరమని విమర్శించారు. ప్రజల హక్కులను కాపాడేందుకు ప్రతిపక్ష పార్టీలన్నీ ఐక్యంగా పోరాడాలని పిలుపునిచ్చారు.

**అభిశంసనకు విపక్షాల మద్దతు**

సీపీఐ(ఎం) రాజ్యసభ సభ్యుడు జాన్ బ్రిట్టాస్, టీఎంసీ ఎంపీ మహువా మొయిత్రా, సమాజ్‌వాదీ పార్టీ ఎంపీ రాజీవ్ రాయ్ తదితరులు ఎన్నికల సంఘం పనితీరుపై విమర్శలు చేశారు. జ్ఞానేశ్ కుమార్‌ను సీఈసీ పదవి నుంచి తొలగించాలని పలువురు ప్రతిపక్ష నేతలు డిమాండ్ చేశారు.

ఈ కార్యక్రమంలో సోనియాగాంధీ, ప్రియాంకాగాంధీ, తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, జార్ఖండ్ ముఖ్యమంత్రి హేమంత్ సోరెన్, వివిధ ప్రతిపక్ష పార్టీల నేతలు పాల్గొన్నారు. అనంతరం జ్ఞానేశ్ కుమార్‌పై చర్యలు తీసుకోవాలని కోరుతూ ప్రవేశపెట్టిన తీర్మానాన్ని ఏకగ్రీవంగా ఆమోదించారు.

## జగన్ ఆస్తుల కేసు విచారణ ముమ్మరం..

**మొదటిపేజీ తరువాయి**

ఇండియా సిమెంట్స్‌కు సంబంధించిన ఛార్జిషీట్‌లో దాఖలైన డిశ్చార్జి పిటిషన్లపై వాదనలు ముగిశాయి. అనంతరం, భారతీ సిమెంట్స్ కేసుకు సంబంధించిన పిటిషన్లపై విచారణను న్యాయస్థానం ప్రారంభించింది.

దశాబ్ద కాలంగా ఈ కేసులు విచారణ దశలోనే నిలిచిపోయాయని, వీటిని వేగవంతం చేయాలని ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) తెలంగాణ హైకోర్టును ఆశ్రయించిన నేపథ్యంలో విచారణ ప్రక్రియ వేగమందుకుంది. హైకోర్టు ఆదేశాలతో సీబీఐ, ఈడీ కేసులపై న్యాయస్థానం రోజువారీ విచారణ చేపడుతోంది. ఇప్పటివరకు ఆరు సీబీఐ ఛార్జిషీట్లకు సంబంధించి మొత్తం 45 డిశ్చార్జి పిటిషన్లపై విచారణ పూర్తయింది.

జగన్‌తో పాటు విజయసాయిరెడ్డి, మాజీ మంత్రులు ధర్మాన ప్రసాదరావు, మోపిదేవి వెంకటరమణ, పారిశ్రామికవేత్త నిమ్మగడ్డ ప్రసాద్, రిటైర్డ్ ఐఏఎస్ అధికారి బీపీ ఆచార్య, అయోధ్యరామిరెడ్డి వంటి పలువురు దాఖలు చేసిన పిటిషన్లపై ఇరుపక్షాల వాదనలు ముగిశాయి. విచారణ పూర్తయిన ఈ 45 డిశ్చార్జి పిటిషన్లపై సీబీఐ కోర్టు ఒకేసారి తన ఆదేశాలను వెలువరించనుంది. దీంతో ఈ కేసుల భవిష్యత్తుపై సర్వత్రా ఉత్కంఠ నెలకొంది.

# రాప్తాడులో రాక్షసుడు

**అనంతపురం క్రైం, రాప్తాడు,అక్టోబర్ 31,(ప్రజావినికిడి):** ఆమె పదో తరగతి విద్యార్థిని.. ఎప్పటిలానే ఉదయం తోటి పిల్లలతో కలిసి ఆటోలో స్కూలుకు వచ్చింది. మొదటి పీరియడ్ తర్వాత టీచర్ ఉండగానే ఓ ఉన్మాది తరగతి గది వద్దకు వచ్చాడు. ఎలక్ట్రిక్ రంపాన్ని ఆన్ చేశాడు. బయట మొక్కలు కట్ చేయడానికేమో అని టీచర్ అనుకున్నంతలోనే.. గదిలోకి ప్రవేశించాడు. 'ఏయ్.. ఎవరు నువ్వు?' అని టీచర్ ప్రశ్నించేంతలోనే.. చేతిలోని ఎలక్ట్రిక్ రంపంతో ఆ విద్యార్థినిపై దాడికి దిగాడు. విచక్షణా రహితంగా కోసేశాడు. బాలిక ముఖం, చేతులు, ఛాతీ భాగం తెగి.. అక్కడికక్కడే రక్తపు మడుగులో పడిపోయింది.

అడ్డుకున్న మరో విద్యార్థినిపైనా ఆ ఉన్మాది దాడికి తెగబడ్డాడు. గది అంతా రక్తం చిందింది. పుస్తకాలు రక్తపు మరకలతో నిండిపోయాయి. ఈ ఘటనతో తరగతి గదిలోని విద్యార్థులంతా భీతావహులయ్యారు. కేకలు వేస్తూ బయటకు పరుగులు తీశారు. శనివారం ఉదయం అనంతపురం జిల్లా రాప్తాడు జిల్లా పరిషత్ పాఠశాలలో జరిగిన దారుణమిది. ఈ ఘటనపై ప్రభుత్వం తీవ్రంగా స్పందించింది. ప్రాణాలతో కొట్టుమిట్టాడుతున్న బాలికను ఆఘమేఘాలపై గ్రీన్ చానల్ ద్వారా బెంగళూరు తరలించింది.

గాయపడిన బాలికది రాప్తాడు మండలం అయ్యవారిపల్లి కాగా, నిందితుడు ఆమెకు వరసకు అన్నయ్య అయ్యే హేమంత్(27) శ్రీసత్యసాయి జిల్లా ధర్మవరం మండలం నాగలూరుకు చెందినవాడని పోలీసులు గుర్తించారు. దాడికి కారణాలు స్పష్టంగా తెలియకపోయినా, ప్రేమ పేరుతో వేధిస్తున్నట్లు చెప్పుకొంటున్నారు.

**కూలీలా వచ్చి.. పథకం ప్రకారమే దాడి..**

రాప్తాడు జడ్పీ పాఠశాలలో పలు నిర్మాణ పనులు జరుగుతున్నాయి. నేరుగా ఒక్కడే వెళితే అనుమానిస్తారని భావించిన హేమంత్, మెటీరియల్ తీసుకుని కొందరు కూలీలు ఆటోలో రాగా, వారి వెనుకే హేమంత్ లోపలికి ప్రవేశించాడు. దీంతో అతడూ పనులకోసమే వచ్చాడని అందరూ భావించారు. పదో తరగతి గది వద్దకు ఉదయం 10 గంటల సమయంలో వెళ్లిన హేమంత్, బయటే ఎలక్ట్రిక్ రంపాన్ని ఆన్ చేశాడు. ఆ సమయంలో గదిలో పాఠాలు చెబుతున్న గణిత ఉపాధ్యాయిని రాజరాజేశ్వరి అది చూసి.. చెట్ల కొమ్మలను కత్తిరిస్తున్నారని భావించారు. అంతలోనే ఉన్మాది లోపలికి రావడంతో ఆమె ప్రశ్నించారు. 'ఏయ్.. ఎవరు నువ్వు..?' అని అంటుండగానే రంపంతో నేరుగా బాలిక వద్దకు దూసుకెళ్లిన హేమంత్, ఆమెపై విచక్షణారహితంగా దాడి చేశాడు. ముఖం, గొంతు, ఛాతీ భాగాలు తీవ్రంగా కోతకు గురయ్యాయి.

ఆమె పక్కనే కూర్చున్న మరో విద్యార్థిని అడ్డుకోబోగా, ఆమెపైనా దాడి చేశాడు. దీంతో ఆమె కాళ్లకు తీవ్ర గాయాలయ్యాయి. బాలిక రక్తపు మడుగులో పడిపోగా, విద్యార్థులందరూ భయంతో పరుగులు తీశారు. అడ్డుకోబోయిన టీచర్‌నూ నిందితుడు బెదిరించాడు. రంపాన్ని తరగతి గదిలోనే పడేసిన ఉన్మాది.. బైక్‌పై పారిపోయాడు. హెచ్ఎంకు ఈ విషయం తెలిసి అక్కడికి వచ్చేసరికి గదిలో దృశ్యాలు భీతావహంగా కనిపించాయి. వెంటనే 108కు సమాచారం ఇచ్చారు. విషయం దావానలంలా వ్యాపించడంతో స్థానికులు, బంధువులు బడివద్దకు చేరుకున్నారు. బాధిత విద్యార్థులను వైద్యశాలకు తరలించారు. బాలికకు తీవ్రగాయాలు కావడంతో బయటి నుంచి ప్రైవేటు వైద్య నిపుణులను రప్పించారు.

స్థానికంగా ఉన్న ఆపరేషన్ థియేటర్‌లో సర్జరీ చేయడం సాధ్యం కాదని, ప్లాస్టిక్ సర్జరీ ఓటీ అవసరమని నిర్ణయించి, బెంగళూరుకు తరలించాలని నిర్ణయించారు. ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ వెంటనే ప్రభుత్వ వైద్యశాలకు చేరుకుని పరిస్థితిని సమీక్షించారు. దాడి గురించి తెలియగానే ఎస్పీ జగదీశ్‌తో హోంమంత్రి అనిత మాట్లాడారు. సమగ్ర నివేదిక ఇవ్వాలని ఆదేశించారు. అనంతపురం సర్వజన వైద్యశాల నుంచి బాలికను బెంగళూరుకు తరలించే క్రమంలో ముగ్గురు వైద్యులు, ఇద్దరు టెక్నీషియన్‌లను పంపించారు. హిమోగ్లోబిన్ శాతం 4కు పడిపోవడంతో ఆస్పత్రిలోనే రక్తం ఎక్కించారు. దారిపొడవునా రక్తం, ప్లాస్మా ఎక్కించేలా ప్రత్యేక బృందాన్ని పంపించారు.

**రైల్వే గేట్‌మన్ చొరవతో దొరికిపోయిన ఉన్మాది**

బాలికపై దాడిచేసిన అనంతరం హేమంత్ అనంతపురం నగర శివారులోని ప్రసన్నాయపల్లి మార్గంలో ధర్మవరం వైపు వెళ్లాడు. ఆ సమయంలో రైలు వస్తుండటంతో ప్రసన్నాయపల్లి గేట్‌ను మూసివేశారు. అయినా ఆగకుండా బైక్‌ను లోపలికి తీసుకుని వెళ్లడంతో గేట్‌మన్ తన సెల్‌ఫోన్‌తో అతడి ఫొటో తీశాడు. అనంతరం.. గేట్‌మన్ తీసిన ఫొటో ఆధారంగా పోలీసులు హేమంత్ అని గుర్తించారు. ధర్మవరం రైల్వేస్టేషన్‌లో అతడ్ని అదుపులోకి తీసుకున్నారు. కానీ, ఇంకా అరెస్టు చేసినట్లు ప్రకటించలేదు. దాడి ఘటన అనంతరం క్లూస్ టీమ్, ఫింగర్ ప్రింట్స్ టీమ్ రాప్తాడు ఉన్నత పాఠశాలకు చేరుకుని అణువణువు పరిశీలించింది. మొత్తం 8 భాగాలుగా డివైడ్ చేసి పాయింట్స్ సేకరించారు. ఘటనపై రెండు కేసులు నమోదు చేశారు.

**రాప్తాడు ఘటనపై ప్రభుత్వం సీరియస్**

పాఠశాల తరగతి గదిలో విద్యార్థినిపై దాడి ఘటనపై ప్రభుత్వం సీరియస్ అయింది. హెచ్‌ఎంతోపాటు ఆ సమయంలో తరగతి గదిలో ఉన్న టీచర్‌ను సస్పెండ్ చేయాలని ఆదేశించింది. అయితే ఈ ఘటనలో వారి బాధ్యత ఎంతనే చర్చ మొదలవడంతో చర్యలను నిలిపేసింది. జరిగిన దారుణంపై నివేదిక పంపాలని జిల్లా విద్యాశాఖ అధికారులను రాష్ట్ర కమిషనర్‌ను ఆదేశించారు. దీంతో క్షేత్రస్థాయి విచారణకు కమిషనర్ తమీమ్ అన్సారియా ఆదివారం జిల్లాకు వస్తున్నారు. ఇక్కడ చికిత్స పొందుతున్న మరో విద్యార్థినిని పరామర్శించి, ఆమెతో దాడి జరిగిన తీరు గురించి మాట్లాడతారు. ఆ తర్వాత రాప్తాడు జడ్పీ ఉన్నత పాఠశాలకు వెళ్లి ఘటన జరిగిన తరగతి గదిని, పాఠశాలలో భద్రతను పరిశీలిస్తారు.

# అర్నబ్ నష్టం రూ.4764 కోట్లు

**మొదటిపేజీ తరువాయి**

రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సాయిప్రసాద్, ఇతర ఉన్నతాధికారులు బృందానికి స్వాగతం పలికారు. అనంతరం సచివాలయంలోని ఆర్టీజీఎస్ (రియల్ టైమ్ గవర్నెన్స్ సొసైటీ) కేంద్రాన్ని సందర్శించిన కేంద్ర బృందానికి, ఆర్టీజీఎస్ అధికారులు తుపాను నష్టంపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. ప్రాథమిక అంచనాల ప్రకారం, తుపాను వల్ల రాష్ట్రానికి రూ.4764 కోట్ల నష్టం వాటిల్లిందని, 12 జిల్లాలు ప్రభావితమయ్యాయని తెలిపారు. ముఖ్యంగా కోనసీమ, పశ్చిమ గోదావరి జిల్లాలు తీవ్రంగా దెబ్బతిన్నాయని పేర్కొన్నారు.ఈ సందర్భంగా విపత్తు నిర్వహణలో రాష్ట్ర ప్రభుత్వం అనుసరించిన విధానాలపై కేంద్ర బృందం ప్రత్యేక ఆసక్తి చూపింది. ముఖ్యంగా 'మన మిత్ర' వాట్సాప్ వేదిక ద్వారా ప్రజల నుంచి ఫిర్యాదులు స్వీకరించి, వాటిని రియల్ టైమ్‌లో పరిష్కరించడాన్ని అధికారులు అభినందించారు. ఇదొక మంచి ప్రయత్నమని, ఇతర రాష్ట్రాలు కూడా ఇలాంటి విధానాన్ని అనుసరించేలా సూచిస్తామని కేంద్ర బృందం సభ్యులు పేర్కొన్నారు.ఈ బృందం నేటి నుంచి రెండు రోజుల పాటు తుపాను ప్రభావిత ప్రాంతాల్లో పర్యటించనుంది. క్షేత్రస్థాయిలో నష్టాన్ని పరిశీలించిన తర్వాత కేంద్రానికి నివేదిక సమర్పించనుంది. రాష్ట్రానికి అవసరమైన సాయం అందేలా చూస్తామని కేంద్ర బృందం హామీ ఇచ్చింది.

# కాంగ్రెస్ హయాంలో పటేల్‌కు గౌరవం దక్కలేదు..

**అమిత్ షా తీవ్ర ఆరోపణలు**

**న్యూఢిల్లీ, అక్టోబర్ 31,(ప్రజావినికిడి):**

సర్దార్ వల్లభ్‌భాయ్ పటేల్‌కు దక్కాల్సిన గౌరవం కాంగ్రెస్ పాలనలో లభించలేదని కేంద్ర హోంమంత్రి అమిత్ షా అన్నారు. ఆయనను పక్కనపెట్టి, ప్రజల జ్ఞాపకాల నుంచి చెరిపేసేందుకు కాంగ్రెస్ పార్టీ నిరంతరం ప్రయత్నించిందని ఆరోపించారు. పటేల్ 151వ జయంతి సందర్భంగా శనివారం ఢిల్లీలో నిర్వహించిన 'ఏక్తా రన్' కార్యక్రమంలో అమిత్ షా మాట్లాడారు.ప్రధాని నరేంద్ర మోదీ గుజరాత్ ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో సర్దార్ పటేల్ స్మారకంగా ప్రపంచంలోనే ఎత్తైన విగ్రహమైన 'స్టాచ్యూ ఆఫ్ యూనిటీ'ని నిర్మించారని షా గుర్తుచేశారు. ఈ స్మారక నిర్మాణం ద్వారా పటేల్ సేవలు, ఆయన వ్యక్తిత్వాన్ని దేశవ్యాప్తంగా ప్రజలకు పరిచయం చేశారని పేర్కొన్నారు.దేశ సమైక్యతకు పటేల్ చేసిన కృషిని అమిత్ షా ప్రస్తావించారు. కేవలం 1,218 రోజుల్లోనే ఆయన అవిభాజ్య భారతదేశ నిర్మాణానికి పునాది వేశారని అన్నారు. పలువురు నాయకులు కలిసి జీవితకాలంలో సాధించలేని పనులను పటేల్ తక్కువ సమయంలోనే పూర్తి చేశారని వ్యాఖ్యానించారు.దేశాన్ని మాదకద్రవ్య రహితంగా మార్చేందుకు ప్రజలంతా సహకరించాలని షా పిలుపునిచ్చారు. 2029 డిసెంబర్ 31 నాటికి భారత్‌ను పూర్తిగా డ్రగ్స్ రహిత దేశంగా తీర్చిదిద్దాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు తెలిపారు. 'నషా ముక్త్ భారత్' సాధనతోనే 'వికసిత్ భారత్' లక్ష్యం దిశగా ముందడుగు వేయగలమని అన్నారు. ఈ ఏడాది మార్చి 31 నాటికి నక్సలిజం నిర్మూలన దిశగా దేశం పురోగతి సాధించిందని పేర్కొన్నారు.మోదీ ప్రధానిగా బాధ్యతలు చేపట్టిన తర్వాత పటేల్ జయంతిని జాతీయ ఐక్యతా దినోత్సవంగా నిర్వహిస్తున్నట్లు షా చెప్పారు. ఆర్టికల్ 370 రద్దుతో జమ్మూకశ్మీర్ పూర్తిస్థాయిలో భారత్‌లో విలీనమైందని, నక్సలిజం నిర్మూలనకు కూడా ప్రభుత్వం చర్యలు తీసుకుందని వివరించారు.

# ప్రభుత్వ బ్యాంకును ప్రైవేటుకు అప్పగిస్తారా?

**ఐడీబీఐ డీల్‌పై కేటీఆర్ ఫైర్**

**హైదరాబాద్ అక్టోబర్ 31 ,(ప్రజావినికిడి):**

ఐడీబీఐ బ్యాంకు ప్రైవేటీకరణ ప్రతిపాదనపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ కేంద్ర ప్రభుత్వాన్ని తీవ్రంగా విమర్శించారు. ప్రభుత్వ రంగ సంస్థలు, బ్యాంకులు జాతి సంపదని, వాటి విలువను ఉద్దేశపూర్వకంగా తక్కువ చేసి అమ్మజూపడంపై ఆయన తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. ఈ మేరకు ఆయన ఎక్స్ (ట్విట్టర్) వేదికగా పలు కీలక ప్రశ్నలు సంధించారు.

"ఐడీబీఐ బ్యాంకు విలువను తక్కువగా అంచనా వేస్తున్నారనే నివేదికలు ఆందోళన కలిగిస్తున్నాయి. రిజర్వ్ ధర కంటే తక్కువకు బిడ్లు వచ్చినప్పుడు నిబంధనలు, మదింపు పద్ధతులను ఎందుకు మార్చారు? ఐడీబీఐ ఉద్యోగులు లేవనెత్తుతున్న ఆందోళనలను ఎందుకు పట్టించుకోవడం లేదు?" అని కేటీఆర్ ప్రశ్నించారు. హైదరాబాద్‌తో పాటు ఇతర ప్రధాన నగరాల్లో బ్యాంకుకు అత్యంత విలువైన భూములు, స్థిరాస్తులు ఉన్నాయని, వాటి విలువను సరిగ్గా లెక్కించారా? లేదా? అని నిలదీశారు. "ప్రతిష్ఠాత్మకమైన ప్రభుత్వ రంగ బ్యాంకును ప్రైవేటుపరం చేసే ముందు కేంద్ర ప్రభుత్వం దేశ ప్రజలకు స్పష్టమైన సమాధానాలు చెప్పాలి. ఇంత తొందర ఎందుకు?" అని ఆయన అన్నారు.

# ఈ ముప్పునూ ఎదుర్కోవాలి!

**మొదటిపేజీ తరువాయి**

అధికారులతో సమీక్షించారు.ఆగ్నేయ బంగాఖాతంలో ఏర్పడిన వాయుగుండం ఆదివారానికి తుఫాన్‌గా బలపడే అవకాశాలున్నాయని, వచ్చే నాలుగు రోజులు దక్షిణ కోస్తాంధ్ర, రాయలసీమ ప్రాంతాల్లో ఓ మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని అధికారులు సీఎంకు వివరించారు. దీంతో వాయుగుండం గమనాన్ని ఉపగ్రహ చిత్రాలు, డాప్లర్ రాడార్ల ద్వారా ప్రతి ఆరు గంటలకు ఒకసారి అంచనా వేసి ముందస్తు చర్యలు చేపట్టాలని సూచించారు. సమర్థ నీటి నిర్వహణ ద్వారా వర్షపు నీటిని సద్వినియోగం చేసుకునేందుకు ప్రణాళిక రూపొందించాలని నిర్దేశించారు.

**అరటికి రూ.35 వేలు, కొబ్బరికి రూ.54 వేలు**

ప్రకృతి విపత్తుల నుంచి రైతులను ఆదుకునేందుకు ఇన్‌పుట్ సబ్సిడీతో పాటు పంటల బీమాపై విస్తృత అవగాహన కల్పించాలని సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు. వచ్చే సీజన్ నుంచి ప్రతి రైతు.. బీమా పరిధిలోకి వచ్చేలా చర్యలు తీసుకోవాలన్నారు. 47 లక్షల మంది రైతులకు చేరువయ్యేలా యాప్‌ను వినియోగించుకోవాలని, ప్రకృతి వ్యవసాయంపై చైతన్యం కల్పించాలన్నారు. సాంకేతికతను వినియోగిస్తున్న చాంపియన్ రైతులను గుర్తించాలని సూచించారు. అర్నబ్ తుఫాన్ వల్ల కొబ్బరి, అరటి పంటలకు జరిగిన నష్టంపై సీఎం సమీక్షించారు. కొబ్బరి పంట దెబ్బతిన్న 1,293 హెక్టార్లకు హెక్టారుకు రూ.54 వేలు చొప్పున, నేలకొరిగిన, తలలు దెబ్బతిన్న చెట్టుకు రూ.1,500 చొప్పున పరిహారం అందించాలని అధికారులను ఆదేశించారు. సుమారు 1.95 లక్షల కొబ్బరి చెట్లు దెబ్బతిన్నట్లు అధికారులు వివరించారు. అలాగే 15వేల హెక్టార్లలో దెబ్బతిన్న అరటి పంటకు హెక్టారుకు రూ.35 వేలు చొప్పున పరిహారం అందిస్తున్నట్లు తెలిపారు.

# ఎల్‌నినోపై ముందస్తు ప్రణాళిక

**మొదటిపేజీ తరువాయి**

ప్రత్యేక నిధులు మంజూరు చేసింది. సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి, నిజామాబాద్ జిల్లాల్లో సింగూరు ప్రత్యామ్నాయ తాగునీటి అవసరాల కోసం రూ.120 కోట్లు కేటాయించినట్లు మంత్రి సీతక్క వెల్లడించారు. ఇతర జిల్లాల్లో తక్షణ అవసరాల కోసం ఒక్కో జిల్లాకు రూ.కోటి చొప్పున నిధులు ఆమోదించినట్లు తెలిపారు.రాష్ట్రంలో తాగునీటి సరఫరా పరిస్థితి, ప్రత్యామ్నాయ ఏర్పాట్లపై శనివారం ఉదయం మిషన్ భగీరథ, పబ్లిక్ హెల్త్ ఇంజనీర్లతో మంత్రి టెలీకాన్ఫరెన్స్ నిర్వహించారు. నీటి ఎద్దడి ఎదురయ్యే ప్రాంతాల్లో స్థానిక నీటి వనరులను వినియోగించుకోవాలని అధికారులను ఆదేశించారు. అవసరమైన చోట బోరుబావులను అద్దెకు తీసుకోవడంతో పాటు ట్యాంకర్ల ద్వారా నీటిని సరఫరా చేసేందుకు రవాణా ఏర్పాట్లు చేయాలని సూచించారు.చేతిపంపులు, సింగిల్ ఫేజ్, త్రీ ఫేజ్ నీటి సరఫరా పథకాలు, బావులు అందుబాటులో ఉండేలా చూడాలన్నారు. మిషన్ భగీరథ సరఫరాకు అంతరాయం ఏర్పడే గ్రామాలు, భూగర్భ జలాలు అడుగంటిన ప్రాంతాలను ముందుగానే గుర్తించి ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలని స్పష్టం చేశారు. నీటి పొదుపు, ఎల్‌నినో ప్రభావంపై ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. రిజర్వాయర్లలో నీటి నిల్వలను నిరంతరం పర్యవేక్షించాలని ఆదేశించారు.ఇటీవల హైదరాబాద్, మేడ్చల్, ఖమ్మం, యాదాద్రి తదితర ప్రాంతాల్లో కురిసిన వర్షపు నీటిని భూగర్భంలోకి ఇంకేలా చర్యలు చేపట్టాలని సీతక్క సూచించారు. తాగునీటి వనరుల వద్ద ఉన్న ఇంకుడు గుంతలు, మ్యాజిక్ పిట్లలోకి నీరు చేరేలా చూడాలని, నిర్మాణంలో ఉన్న పనులను రెండు రోజుల్లో పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.

# రాష్ట్రంలో జంగిల్ రాజ్ నడుస్తోంది..

**మొదటిపేజీ తరువాయి**

బాధితురాలిని కాపాడే ప్రయత్నంలో మరో విద్యార్థిని కూడా గాయపడటం దురదృష్టకరమని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.ప్రభుత్వం పాలనను పక్కనపెట్టి, రాజకీయ కక్ష సాధింపులు, 'రెడ్ బుక్' పాలనకే ప్రాధాన్యం ఇస్తోందని, దీనివల్లే నేరస్థులు చట్టమంటే భయం లేకుండా రెచ్చిపోతున్నారని జగన్ ఆరోపించారు. గాయపడిన విద్యార్థినులకు తక్షణమే అత్యుత్తమ వైద్యం అందించాలని, వారి కుటుంబాలకు ప్రభుత్వం ధైర్యం చెప్పాలని డిమాండ్ చేశారు. నిందితుడిని వెంటనే అరెస్ట్ చేసి, పారదర్శక విచారణ ద్వారా కఠినంగా శిక్షించాలని కోరారు. రాష్ట్రవ్యాప్తంగా పాఠశాలల్లో భద్రతా ప్రమాణాలపై తక్షణమే సమీక్ష జరపాలని, ఈ ఘటనకు ముఖ్యమంత్రి చంద్రబాబు, నారా లోకేశ్ పూర్తి బాధ్యత వహించాలని జగన్ అన్నారు.

ప్రజా వినికిడి
మా అక్షరం-మీ ఆయుధం · తెలుగు దినపత్రిక
ఆదివారం 1 నవంబర్ 2026

# పంచాయతీ కార్యాలయంలో సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి

**వాజేడు,నవంబర్ 1,(ప్రజావినికిడి):**
వాజేడు మండలంలోని గుమ్మడిదొడ్డి గ్రామ పంచాయతీలో భారత ఉక్కు మనిషి సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ వేదికపై సర్పంచ్ మాట్లాడుతూ, దేశంలోని 500,కు పైగా సంస్థానాలను భారతదేశంలో విలీనం చేసి జాతీయ సమగ్రతకు బలమైన పునాది వేసిన మహనీయుడని కొనియాడారు. 1875 అక్టోబర్ 31న జన్మించిన ఆయన1950 డిసెంబర్15న మరణించారని గుర్తుచేశారు. ఆయన జన్మదినాన్ని జాతీయ ఐక్యతా దినోత్సవంగా జరుపుకుంటున్నామని తెలిపారు.దేశ ఐక్యత,సమగ్రత, అంకితభావం, నాయకత్వ లక్షణాల్లో పటేల్ జీవితం నేటి తరానికి ఆదర్శమని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో డిపిఓ, వెంకయ్య, సర్పంచ్ బోదెబోయిన భరత్ కుమార్, ఉపర్పంచ్ రాజశ్రీ ,పంచాయతీ కార్యదర్శులు ప్రవీణ్,వేణు, కార్తీక్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## పలువురికి జాతీయ ఐక్యత అవార్డులు ప్రదానం

**హిమాయత్ నగర్, (ప్రజావినికిడి ):** జాతీయ ఐక్యత దినోత్సవం సందర్భంగా విజయభాస్కర్ రెడ్డి,కర్రోళ్ల చంద్రయ్య ముదిరాజ్, సయ్యద్ అబ్దుల్ ముతకబీర్‌లకు జాతీయ ఐక్యత అవార్డులు-2026 ప్రదానం చేశారు. తెలంగాణ సిటిజన్స్ కౌన్సిల్ రాష్ట్ర శాఖ ఆధ్వర్యంలో శనివారం తెలంగాణ శాసనమండలి కార్యాలయంలో ఈ కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన శాసనమండలి డిప్యూటీ చైర్మన్, మాజీ ఎంపీ డాక్టర్ బండ ప్రకాష్ మాట్లాడుతూ, దేశ సమగ్రత, శాంతి, సామరస్యాల పరిరక్షణలో జాతీయ ఐక్యత ఎంతో ముఖ్యమని అన్నారు.సర్దార్ వల్లభాయ్ పటేల్ దేశాన్ని ఏకతాటిపైకి తీసుకురావడంలో కీలక పాత్ర పోషించారని కొనియాడారు.తెలంగాణ సిటిజన్స్ కౌన్సిల్ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ రాజ్ నారాయణ ముదిరాజ్ అధ్యక్షత వహించగా, ప్రముఖ విద్యావేత్త, పర్యావరణవేత్త డాక్టర్ లయన్ కోమటిరెడ్డి గోపాల్ రెడ్డి మాట్లాడుతూ, విద్యార్థుల్లో జాతీయ ఐక్యత భావనను పెంపొందించాలని సూచించారు.ఈ సందర్భంగా సంఘ సేవకుడు మడిగాల విజయభాస్కర్ రెడ్డి,సీనియర్ నాయకుడు కర్రోళ్ల చంద్రయ్య ముదిరాజ్, ప్రముఖ విద్యావేత్త, మౌంట్ మెర్సీ పాఠశాల కరస్పాండెంట్ సయ్యద్ అబ్దుల్ ముతకబీర్‌లను శాలువా,జ్ఞాపిక, ప్రశంసాపత్రాలతో సత్కరించి అవార్డులు అందజేశారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ సిటిజన్స్ కౌన్సిల్ ప్రతినిధులు, పలువురు ప్రముఖులు పాల్గొన్నారు.

## రామాయణ చిత్రంతో మంగళ్‌మయ్ భాగస్వామ్యం

**హిమాయత్ నగర్, (ప్రజావినికిడి):** సంప్రదాయ దీపాల నూనె బ్రాండ్ మంగళ్‌మయ్, నమిత్ మల్హోత్రా రూపొందిస్తున్న 'రామాయణ: రైజ్ ఆఫ్ ఎ లెజెండ్'చిత్రానికి అధికారిక దీపాల నూనె భాగస్వామిగా చేతులు కలిపింది. నవంబర్ 5న విడుదల కానున్న ఈ చిత్రంతో భాగస్వామ్యం ద్వారా దీపావళి సందర్భంగా భారతీయ కుటుంబాలకు మరింత చేరువ కావాలని సంస్థ లక్ష్యంగా పెట్టుకుంది.మంగళ్‌మయ్ కే దియే ఖుషియోన్ కే లియే' ప్రచారంలో భాగంగా సామాజిక మాధ్యమాల్లో పోటీలు, ప్రత్యేక బహుమతులు, పండుగ ప్రచార కార్యక్రమాలను నిర్వహించనుందిమహిళా కళాకారులను ప్రోత్సహించేలా ప్రత్యేక ప్రమిదల తయారీకి కూడా ఒక స్వచ్ఛంద సంస్థతో భాగస్వామ్యం కుదుర్చుకుంది. సంప్రదాయ దీపారాధనకు రామాయణ ఇతిహాసంలోని సాంస్కృతిక విలువలను జోడిస్తూ వినియోగదారులతో అనుబంధాన్ని బలోపేతం చేసుకోవాలని మంగళ్‌మయ్ భావిస్తోంది.

# ఏజెన్సీలో ప్రభుత్వ భూములు రక్షించాలి

**జిపస్ప జిల్లా కార్యదర్శి జజ్జరి. సత్యనారాయణ -1/70 చట్టాన్ని పటిష్టంగా అమలు చేయాలి**

**వాజేడు,నవంబర్ 1,(ప్రజావినికిడి):**
ఏజెన్సీలో అన్యాక్రాంతమవుతున్న ప్రభుత్వ భూములు కాపాడాలని,గొండ్వానా సంక్షేమ పరిషత్ జిల్లా కార్యదర్శి జజ్జరి సత్యనారాయణ అన్నారు.
శనివారం వాజేడు మండలం కేంద్రంలో గోండ్వానా సంక్షేమ పరిషత్ ముఖ్య కార్యకర్తల సమావేశంలో కారం రాజబాబు అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో గొండ్వానా సంక్షేమ పరిషత్ ములుగు జిల్లా కార్యదర్శి జెజ్జరి సత్యనారాయణ పాల్గొని మాట్లాడుతూ,
భారత రాజ్యాంగంలో 5వ షెడ్యూల్ భూభాగంలో పొందుపరిచిన 1/70 చట్టం ప్రకారంగా వాజేడు మండల కేంద్రంలో గిరిజనేతరుల కబ్జాలో ఉన్న ప్రభుత్వ భూములను తక్షణమే సర్వే చేసి నిరుపేద ఆదివాసులకు భూ పంపిణీ చేయాలని ఆయన డిమాండ్ చేశారు.ఏజెన్సీ ప్రాంతంలో 1/70 చట్టాన్ని పటిష్టంగా అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు.వాజేడు మండలంలో వలస గిరిజనేతరులు

1/70 చట్టానికి విరుద్ధంగా వచ్చి ప్రభుత్వ భూములను దౌర్జన్యంగా ఆక్రమించుకొని రియల్ ఎస్టేట్ వ్యాపారాలు చేస్తున్నారని,ఏజెన్సీ లో వలస నిరోధిక చట్టాన్ని పటిష్టంగా అమలు చేసి వలస గిరిజనేతరులను మైదాన ప్రాంతానికి తరలించాలని డిమాండ్ చేశారు.వలస గిరిజనేతరులు దౌర్జన్యంగా ప్రభుత్వ భూములను ఆక్రమించుకుంటుంటే అధికారి యంత్రం మాత్రం చూసి చూడనట్టుగా వ్యవహరించడం చాలా దారుణమని ఆయన తీవ్రస్థాయిలో మండిపడ్డారు.
ఆదివాసీలు బ్రిటీష్ హయం నుండి ఎన్నో పోరాటాలు చేసినప్పటికీ నేటికీ కూడా ఆ చట్టాలు అమలు కాకుండా ఈ పాలకులే అడ్డుకుంటున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. స్వతంత్రం వచ్చి 80 ఏళ్లు గడుస్తున్నప్పటికీ నేటికీ 1/70 చట్టం అమలు కావడం లేదంటే ఇది ఎవరి తప్పు అని ఆయన ప్రశ్నించారు.గిరిజనేతరుల కబ్జాలో ఉన్న వేలాది ఎకరముల ప్రభుత్వ భూమి ప్రభుత్వం స్వాధీనం చేసుకోవాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో ఉగేంధర్,తిమోతీ పాల్గొన్నారు

# ఉచిత హోమియో వైద్య శిబిరం ప్రారంభం

**హిమాయత్ నగర్, (ప్రజావినికిడి):**
హోమియోపతిక్ మెడికల్ అసోసియేషన్ ఆఫ్ తెలంగాణ (హెచ్ మ్యాట్) అనుబంధమైన డా.సి.యల్.మోడీ చారిటబుల్ హోమియోపతిక్ డిస్పెన్సరీ &స్పెషాలిటీ క్లినిక్స్ ద్వారా నిర్వహించే ఉచిత హోమియో వైద్య శిబిరాన్ని హిమాయత్ నగర్ డివిజన్ కార్పొరేటర్ , గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ స్టాండింగ్ కమిటీ మెంబెర్ మహాలక్ష్మి రామన్ గౌడ్ ప్రారంభించారు. అసోసియేషన్ అధ్యక్షుడు, మెడికల్ డైరెక్టర్ డా.కె.గోపాలకృష్ణ అధ్యక్షతన స్వాగతోపన్యాసం చేయగా ప్రధాన కార్యదర్శి వారు నిర్వహించే వైద్యసేవలను వివరించారు. మొదటగా జ్యోతి ప్రజ్వలన చేసి, హోమియోపతి వైద్య వ్యవస్థాపకుడు డా.శామ్యూల్ హానిమన్ చిత్ర పటానికి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా కార్పొరేటర్ మహాలక్ష్మి రామన్ గౌడ్ మాట్లాడుతూ 60 సంవత్సరాలనుండి హోమియో వైద్యసేవలు అందిస్తూ,ఉచిత హోమియో వైద్య శిబిరాన్ని శాశ్వత ప్రతిపాదకన నిర్వహించడానికి ముందుకు వచ్చిన హెచ్ మ్యాట్ అధ్యక్షులు డా. కె.గోపాలకృష్ణ, ప్రధాన కార్యదర్శి డా.జి.దుర్గాప్రసాద్ రావులను అభినందించారు. ఈ అసోసియేషన్ ద్వారా

నిర్వహిస్తున్న వైద్య సేవలను హిమాయత్ నగర్ డివిజన్ ప్రజల్లోకి తీసుకెళ్లడానికి తనవంతు కృషి చేస్తానని,ఈ అవకాశాన్ని అందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఉచిత హోమియోపతి వైద్యశిబిరం ఇప్పటి నుండి ప్రతినెలా చివరి శనివారం రోజు ఉదయం 10గం. నుండి 1గం. వరకు అనుభవజ్ఞులైన వైద్యులచే నిర్వహిస్తామని, ఉచిత కన్సల్టెషన్ తో పాటు వారానికి సరిపోయే మందులు కూడా ఉచితంగా ఇస్తామని అధ్యక్షుడు డా.గోపాలకృష్ణ తెలిపారు. ప్రారంభ శిబిరంలో సీనియర్ హోమియో వైద్యులు, డా.యన్ యస్ రఘురాం, డా.భావనా గురునాని కన్సల్టెషన్ సేవలు అందించగా నెల నెలా ఇద్దరు సీనియర్ హోమియో వైద్యులు ఉచితంగా సేవలు అందిస్తారని డా.దుర్గాప్రసాద్ రావు తెలిపారు.ఈ కార్యక్రమంలో అసోసియేషన్ గవర్నింగ్ కౌన్సిల్ సీనియర్ సభ్యురాలు డా.కె.కల్పన, ఉపాధ్యక్షుడు డా.ఎ.మాణిక్ ప్రభు, ఒ.పి.డి.కన్సల్టెంట్ డా.శ్రీనిధి, ఇంటర్న్ డా.షేక్ షాహేదా, డిస్పెన్సరీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# రాజ్యాంగ పరిరక్షణలో న్యాయవాదుల పాత్ర కీలకం

## జస్టిస్ జి. రాధారాణి

**ఎల్బీనగర్,(ప్రజావినికిడి):**
రాజ్యాంగం కల్పించిన హక్కులు, ప్రజాస్వామ్య విలువలు, న్యాయవ్యవస్థ స్వతంత్రతను కాపాడటంలో న్యాయవాదులు కీలక పాత్ర పోషించాలని తెలంగాణ రాష్ట్ర వినియోగదారుల వివాదాల పరిష్కార కమిషన్ చైర్మన్ జస్టిస్ జి. రాధారాణి అన్నారు. న్యాయవ్యవస్థపై రాజకీయ ఒత్తిళ్లు తొలగినప్పుడే అందరికీ సమాన న్యాయం అందుతుందని పేర్కొన్నారు.
ఎల్బీనగర్‌లోని మహాత్మాగాంధీ న్యాయ కళాశాల ప్రాంగణంలో ఆల్ ఇండియా లాయర్స్ అసోసియేషన్ (ఐలు) రంగారెడ్డి జిల్లా నాలుగో మహాసభలు జిల్లా అధ్యక్షుడు అబ్బగాని వెంకటేశ్వర్లు అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా 'రాజ్యాంగ పరిరక్షణలో న్యాయవాదుల పాత్ర'పై ప్రత్యేక సదస్సు నిర్వహించారు.
ముఖ్య అతిథిగా హాజరైన జస్టిస్ రాధారాణి మాట్లాడుతూ అన్యాయానికి గురైన వారికి

న్యాయవాదులు అండగా నిలవాలని, న్యాయం, సమానత్వం, ప్రజాస్వామ్య విలువలకు ప్రాధాన్యత ఇవ్వాలని పిలుపునిచ్చారు. ముఖ్యంగా యువ న్యాయవాదులు రాజ్యాంగ స్ఫూర్తితో ధైర్యంగా తమ వాదనలు వినిపించాలని సూచించారు. న్యాయవ్యవస్థపై ప్రజలకు విశ్వాసం కల్పించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు.
కార్యక్రమంలో ప్రిన్సిపల్ జిల్లా సెషన్స్ జడ్జి కరణ్ కుమార్, సీనియర్ సివిల్ జడ్జి హనుమంతరావు, ఐలు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పార్థసారథి, తెలంగాణ బార్ కౌన్సిల్ సభ్యురాలు సి.హెచ్. శైలజ పాల్గొన్నారు.

### ఐలు జిల్లా నూతన కమిటీ ఎన్నిక

మహాసభలో ఐలు రంగారెడ్డి జిల్లా నూతన కమిటీని ఎన్నుకున్నారు. గౌరవ అధ్యక్షుడిగా బి. శివకుమార్ గౌడ్, అధ్యక్షుడిగా కే. అరుణ్ కుమార్, ప్రధాన కార్యదర్శిగా అబ్బగాని వెంకటేశ్వర్లు గౌడ్, కోశాధికారిగా టి. సంధ్యారాణి ఎన్నికయ్యారు. ఉపాధ్యక్షులుగా ప్రభాకర్ గౌడ్, చాముండరి కుమారి, బి. చంద్రశేఖర్ ఆజాద్, సహాయ కార్యదర్శులుగా శ్రీ రామాంజనేయులు, మంజుల దేవి, బి. శ్రీదేవి ఎన్నికయ్యారు. పలువురిని కార్యవర్గ సభ్యులుగా ఎంపిక చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా న్యాయవాదులు, యువ న్యాయవాదులు, న్యాయ కళాశాల ప్రతినిధులు పాల్గొన్నారు.

# తల్లి,బిడ్డ మృతి ఘటనపై కదిలిన వైద్యశాఖ

**షాద్‌నగర్ ప్రభుత్వ ఆసుపత్రిలో డీసీహెచ్‌ఎస్ ఆకస్మిక తనిఖీ**

**సమగ్ర విచారణ జరిపి పూర్తి వివరాలు వెల్లడిస్తాం**

**డిసిహెచ్‌ఎస్ జిల్లా ఆసుపత్రుల సమన్వయ అధికారి అనురాగిణి**

**షాద్‌నగర్, (ప్రజావినికిడి):** ప్రభుత్వ కమ్యూనిటీ ఆసుపత్రిలో తల్లి,బిడ్డ మృతి చెందిన ఘటనపై వెలువడిన వార్తా కథనాలకు వైద్యశాఖ స్పందించింది.ఈ నేపథ్యంలో జిల్లా ఆసుపత్రుల సమన్వయ అధికారి (డీసీహెచ్ఎస్) అనురాగిణి శనివారం షాద్‌నగర్ ప్రభుత్వ ఆసుపత్రిని

ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా ఆసుపత్రిలో కొనసాగుతున్న వైద్య సేవలు,అక్కడ నెలకొన్న సమస్యలను పరిశీలించారు. తల్లి,బిడ్డ మృతి చెందిన ఘటనకు సంబంధించిన వివరాలను ఆసుపత్రి వైద్యులు, సిబ్బందిని

అడిగి తెలుసుకున్నారు.ఘటనకు దారితీసిన పరిస్థితులపై ఆరా తీశారు.ఈ ఘటనపై త్వరలోనే సమగ్ర విచారణ నిర్వహించి, పూర్తి వివరాలను వెల్లడిస్తామని డీసీహెచ్ఎస్ అనురాగిణి తెలిపారు

ప్రజా వినికిడి
మా అక్షరం-మీ ఆయుధం తెలుగు దినపత్రిక



# డెలివరీ కోసం ప్రభుత్వాసుపత్రికి వచ్చి

# ప్రాణాలు కోల్పోయిన తల్లి,శిశువు

## నలుగురు గైనకాలజిస్ట్ వైద్యులు ఉంటే డ్యూటీలో ఒక్కరు కూడా ఉండరా.?

## ఇది షాద్ నగర్ ప్రభుత్వాసుపత్రి వైద్యుల దుస్థితి..

**షాద్ నగర్,(ప్రజావినికిడి):**
షాద్ నగర్ ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రసవం కోసం వచ్చిన కొందుర్గు మండలం చెరుకుపల్లి గ్రామానికి చెందిన గర్భిణీ స్త్రీ రాధ,తో పాటు కడుపులోని శిశువు మృతి చెందడానికి వైద్య సిబ్బంది నిర్లక్ష్యమే కారణమని రాధా భర్త రమేష్ ఆరోపించారు.
శుక్రవారం ఉదయం 11 గంటలకు ఆసుపత్రికి తీసుకువస్తే సాయంత్రం వరకు.డెలివరీ అవుతుందని వైద్య సిబ్బంది తెలిపారని కానీ సాయంత్రం 5 గంటల సమయంలో పేషెంట్ కు సీరియస్ గా ఉంది వెంటనే పెద్ద ఆసుపత్రికి తీసుకెళ్లాలని చెప్పడంతో అప్పటికే తల్లితో పాటు శిశువు కూడా షాద్ నగర్ ప్రభుత్వ ఆసుపత్రిలోనే మృతి చెందిందని,ఘటనపై పూర్తి స్థాయిలో విచారణ చేపట్టి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారూ బాధితులు..

### అటెండర్లు,ఆయాలు,ఒక్క గైనకాలజిస్ట్ ఉంటే ఒట్టు

షాద్ నగర్ ప్రభుత్వ ఆసుపత్రిలో మొత్తం నలుగురు గైనకాలజిస్టు వైద్యులు నలుగురు అనీస్థీషియా వైద్యులు ఉండాలి కాని ఉదయం 11 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు ఒక్క గైనకాలజిస్ట్ కూడా ఆసుపత్రిలో డ్యూటీలో లేకపోవడంతో డెలివరీ సమయంలో ఓ డ్యూటి డాక్టర్ స్టాఫ్ నర్స్ అటెండర్లు ఆయాలు తప్ప ఒక్కరు కూడా లేకపోవడంతో డ్యూటీ డాక్టర్ శుభశ్రీ,స్టాఫ్ నర్స్ జ్యోతి,ఆయామ్మ అటెండర్లు,జయమ్మ సత్యమ్మ మాత్రమే డెలివరీ సమయంలో గర్భిణీ స్త్రీ రాధ దగ్గర ఉండి సేవలందిస్తున్నారు ఇందులో ఉన్న ఓ డ్యూటి డాక్టర్ మాత్రం సెల్ఫోన్ చేతిలో పట్టుకొని ప్రాణాలతో ఒకవైపు రాధ కొట్టుమిట్టాడుతుంటే డాక్టర్ చూస్తున్న పక్క ఆధారాలు వెలుగులోకి వచ్చాయి.మరి వైద్య సిబ్బంది తమ తప్పు ఏమి లేదని చెప్పకుంటే ఈ ఆధారాలతోనైనా వైద్య శాఖ ఉన్నత స్థాయి అధికారులు చర్యలు తీసుకుంటారా ఈ ప్రభుత్వాసుపత్రి వైద్య సిబ్బందిని ఇలాగే వదిలేస్తారా అన్నది వేచి చూడాల్సిందే..

### ఈ నిర్లక్ష్యం ఎవరిది

షాద్ నగర్ కమ్యూనిటీ ప్రభుత్వాసుపత్రిలో ఇప్పటికే నలుగురు గర్భిణీ స్త్రీలకు సంబంధించిన గైనకాలజిస్ట్ వైద్యులు,ఉన్నారు.నలుగురు అనిస్తీషియా మత్తు వైద్యులు విధుల్లో కొనసాగుతున్నారు,ఇంతమంది గైనిక్ వైద్యులు అనిస్థిషియా వైద్యులు ఉండగా గర్భిణీ స్త్రీ రాధకు వెంటనే ఎందుకు సర్జరీ చేయలేకపోయారనేది కుటుంబ సభ్యుల ఆరోపణ,చివరికి తల్లి శిశువు మృతి చెందిన ఘటనలో ప్రాణం పోయాక వైద్య సిబ్బంది సంతాపం ప్రకటించడం విడ్డూరంగా ఉందని కుటుంబ సభ్యులు ఆవేదన వ్యక్తపరిచారు.

# నాగర్‌కర్నూల్ బస్సుకు ప్రమాదం

## కంటైనర్‌ను వెనుక నుంచి ఢీకొట్టిన బస్సు

### వై జంక్షన్ వద్ద ట్రాఫిక్‌లో ప్రమాదం పలువురు ప్రయాణికులకు గాయాలు

### ప్రాణనష్టం లేకపోవడంతో ఊపిరిపీల్చుకున్న అధికారులు

**షాద్ నగర్,(ప్రజావినికిడి):**షాద్ నగర్ నియోజకవర్గంలోని కొత్తూరు మున్సిపాలిటీ పరిధిలోని వై జంక్షన్ వద్ద శనివారం సాయంత్రం రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది.నాగర్‌కర్నూల్ నుంచి హైదరాబాద్ వైపు వెళ్తున్న (టీఎస్31టీ6789)నంబర్ గల ఆర్టీసీ బస్సు ట్రాఫిక్‌లో ముందున్న కంటైనర్ లారీని వెనుక నుంచి ఢీకొట్టింది.సాయంత్రం కొత్తూరు వై జంక్షన్ వద్ద వాహనాల రద్దీతో ట్రాఫిక్ నిలిచిపోయింది.ఈ క్రమంలో బస్సు కంటైనర్ లారీని ఢీకొనడంతో పలువురు ప్రయాణికులకుగాయాలయ్యాయి.అయితే ఈ ప్రమాదంలో ఎలాంటి ప్రాణనష్టం జరగకపోవడంతో ప్రయాణికులు,స్థానికులు ఊపిరిపీల్చుకున్నారు.బస్సు డ్రైవర్ నిర్లక్ష్యమే ప్రమాదానికి కారణమని స్థానికులు ఆరోపిస్తున్నారు. సమాచారం అందుకున్న ట్రాఫిక్ పోలీసులు వెంటనే ఘటనా స్థలానికి చేరుకుని వాహనాల రాకపోకలను క్రమబద్ధీకరించి ట్రాఫిక్‌ను క్లియర్ చేశారు.

# బోరు మోటర్‌ను ప్రారంభించిన మున్సిపల్ చైర్మన్ అగ్గనూర్ బసవేశ్వర్

**షాద్‌నగర్,(ప్రజావినికిడి):**

పట్టణ శివారులోని హాజిపల్లి గ్రామ పరిధిలో ఉన్న సిండికేట్ కాలనీలో విద్యార్థుల కోసం నూతనంగా నిర్మిస్తున్న ప్రభుత్వ పాఠశాల భవనం వద్ద ఏర్పాటు చేసిన బోరు మోటర్‌ను మున్సిపల్ చైర్మన్ అగ్గనూర్ బసవేశ్వర్ ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, విద్యార్థులకు విద్యతో పాటు మౌలిక సదుపాయాలు కల్పించడం ఎంతో ముఖ్యమని అన్నారు. పాఠశాలలో చదువుకునే విద్యార్థులకు తాగునీటి ఇబ్బందులు కలగకుండా బోరు మోటర్‌ను ప్రారంభించడం సంతోషకరమని పేర్కొన్నారు.ముఖ్యంగా సంచార జాతుల విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించడంతో పాటు వారికి అవసరమైన మౌలిక వసతులు కల్పించేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని సూచించారు.
ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు మెరుగైన వసతులు కల్పిస్తే వారు విద్యలో మరింత రాణించేందుకు అవకాశం ఉంటుందని తెలిపారు.పాఠశాల అభివృద్ధికి అవసరమైన సదుపాయాల కల్పనకు తన వంతు సహకారం అందిస్తానని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బాబర్,గ్రామ సర్పంచ్ కుమార్,ఉప సర్పంచ్ గంగాధర్,వార్డు సభ్యులు విష్ణు, నిరంజన్, సీనియర్ నాయకులు బాదేపల్లి సిద్ధార్థ,సుదర్శన్, జంగయ్య,రాము తదితరులు పాల్గొన్నారు.

## చించోడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా వైద్యాధికారి కళ్యాణ్ చక్రవర్తి

### వైద్య సేవలు,సిబ్బంది హాజరు,ప్రయోగశాల,టీకాల నిల్వలపై పరిశీలన

**షాద్ నగర్,(ప్రజావినికిడి):**రంగారెడ్డి జిల్లా వైద్యాధికారి డాక్టర్ కళ్యాణ్ చక్రవర్తి శనివారం షాద్‌నగర్ డివిజన్ ఫరూఖ్‌నగర్ మండలంలోని చించోడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఆసుపత్రిలో అందుతున్న వైద్య సేవలు, సిబ్బంది పనితీరు,ప్రయోగశాల నిర్వహణ,మందులు,టీకాల నిల్వ విధానాలను క్షుణ్ణంగా పరిశీలించారు.తొలుత హెల్త్ ఎడ్యుకేటర్ జె.శ్రీనివాసులును కలిసి ఆసుపత్రిలో పనిచేస్తున్న రెగ్యులర్,కాంట్రాక్టు సిబ్బంది వివరాలను అడిగి తెలుసుకున్నారు.స్టాఫ్ నర్స్ వినీతను కలిసి ఆరోజు వచ్చిన రోగుల సంఖ్య, వారిలో రక్త పరీక్షలకు పంపించిన వారి వివరాలను తెలుసుకున్నారు. అనంతరం ప్రయోగశాలను సందర్శించి ల్యాబ్ టెక్నీషియన్ అశోక్ నిర్వహిస్తున్న పరీక్షలు, రికార్డులు,ప్రయోగశాల రిజిస్టర్లను పరిశీలించారు.క్షయ వ్యాధి నిర్ధారణకు కఫ పరీక్షలు నిర్వహిస్తున్నారా లేదా అని ఆరా తీశారు.అనంతరం

ఫార్మసిస్ట్ పర్వతాలుతో కలిసి గర్భిణులు,చిన్నారులకు అందించే టీకాల నిల్వ విధానాన్ని పరిశీలించారు. ఐఎల్ఆర్ పరికరంలో టీకాలను భద్రపరిచే విధానం,కోల్డ్ చైన్ నిర్వహణ,ఉష్ణోగ్రతల నమోదు రిజిస్టర్లను తనిఖీ చేశారు. కార్యాలయంలో సిబ్బంది హాజరు, విధుల నిర్వహణకు సంబంధించిన రిజిస్టర్లను పరిశీలించి,ఈ వారానికి సంబంధించిన పర్యటన వివరాలను మూమెంట్ రిజిస్టర్‌లో వెంటనే నవీకరించాలని సూచించారు. విధులకు గైర్హాజరైన కాంట్రాక్టు డేటా ఎంట్రీ ఆపరేటర్‌కు వివరణ ఇవ్వాలని ఆదేశించారు.
ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ప్రసవాల సంఖ్యను పెంచేందుకు ప్రత్యేక శ్రద్ధ చూపాలని స్టాఫ్ నర్స్ వినీతకు సూచించారు. ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించడంతో పాటు ప్రభుత్వ ఆసుపత్రులపై ప్రజల్లో నమ్మకం పెరిగేలా సిబ్బంది బాధ్యతాయుతంగా విధులు నిర్వహించాలని తెలిపారు.ఈ తనిఖీలో రంగారెడ్డి జిల్లా డీపీఓ అక్రమ్,డీఎంఎంహెచ్ఓ సీసీ సురేష్,చించోడు ఆరోగ్య కేంద్రం హెల్త్ ఎడ్యుకేటర్ జె.శ్రీనివాసులు, హెల్త్ సూపర్వైజర్ శ్రీరామ,ఫార్మసిస్ట్ పర్వతాలు,స్టాఫ్ నర్స్ వినీత, ల్యాబ్ టెక్నీషియన్ అశోక్,కంటింజెంట్ వర్కర్ మణెమ్మ తదితరులు పాల్గొన్నారు.

## రైతు పొలానికి వెళ్లి సమస్యలు తెలుసుకున్న తహసీల్దార్ టి.రాజేందర్ రెడ్డి

**షాద్ నగర్,(ప్రజావినికిడి):**

షాద్ నగర్ నియోజకవర్గంలోని కేశంపేట మండల తహసీల్దార్ టి.రాజేందర్ రెడ్డి వినూత్నంగా ప్రయోగానికి తెరలేపారు.మండల పరిధిలోని సంతాపూర్ గ్రామానికి చెందిన రైతు కృష్ణయ్య పొలం వద్దకు స్వయంగా వెళ్లి ఆయనతో మాట్లాడి ఎల్ నినో ప్రభావం వల్ల రైతుల వ్యవసాయ పరిస్థితులను, కుటుంబ వివరాలను అడిగి తెలుసుకున్నారు.దేశవ్యాప్తంగా ఎల్ నినో ప్రభావంతో నైరుతి రుతుపవనాలు బలహీనపడటం వల్ల వరి,వేరుశనగ,పత్తి,చెరకు వంటి పంటల సాగు దెబ్బతిన్నాయని,పంట దిగుబడులు తగ్గి ఆహార సంక్షోభం ఏర్పడే ప్రమాదం సమీపిస్తున్న తరుణంలో.ఈ సందర్భంగా పంటలపై ఎల్‌నినో ప్రభావం ఏమైనా ఉందా? ప్రస్తుతం వ్యవసాయం ఎలా సాగుతోంది? పంటల పరిస్థితి ఎలా ఉంది? వ్యవసాయంలో ఎదురవుతున్న ఇబ్బందులు ఏమిటి? అని రైతును అడిగి తెలుసుకున్నారు.అలాగే రైతు వద్ద ఉన్న పశువులు, సంఖ్య, కుటుంబ పరిస్థితుల గురించి కూడా ఆరా తీశారు.అధికారులే స్వయంగా రైతుల వద్దకు వెళ్లి వారి కష్టసుఖాలను తెలుసుకోవడం పట్ల స్థానికంగా చర్చనీయాంశమైంది. క్షేత్రస్థాయిలో రైతుల జీవన పరిస్థితులను తెలుసుకోవాలనే తహసీల్దార్ చొరవ పలువురి దృష్టిని ఆకర్షించింది.

# పద్మశాలి దసరా మేలాను విజయవంతం చేయాలి..-గుజ్జ సత్యం..

### జాతీయ సంక్షేమ సంఘం ఉపాధ్యక్షులు పిలుపు

**ఎల్బీనగర్,(ప్రజావినికిడి):**
వనస్థలిపురం ఆటోనగర్ లోని జింకల పార్క్ లో నవంబర్ 1న జరగబోయే పద్మశాలి దసరా మేళాను విజయవంతం చేయాలని జాతీయ బిసి సంక్షేమ సంఘం ఉపాధ్యాక్షుడు గుజ్జ సత్యం పిలుపునిచ్చారు.వనస్థలిపురం జింకల పార్కులో పున్న గణేష్ నేత అధ్యక్షతన ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో వారు మాట్లాడుతూ, రాష్ట్రవ్యాప్తంగా ఉన్న పద్మశాలీలందరూ కుటుంబ సమేతంగా పాల్గొనాలని పిలుపునిచ్చారు.పద్మశాలీల ఐక్యత, ఆత్మీయతకు ప్రతీకగా ఏటా నిర్వహించే పద్మశాలి దసరా

మేళాకు విశేష ఆదరణ లభిస్తోందన్నారు.నవంబర్ 1వ తారికున ఉదయం 10.30 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు జరిగే ఈ కార్యక్రమానికి అన్ని రాజకీయ పార్టీలకు చెందిన పద్మశాలి నాయకులను ఆహ్వానించినట్లు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో రాజకీయ నాయకుల ప్రసంగాలు సాంస్కృతిక కార్యక్రమాలు ఆటపాటలు కొలహాలాలు బతుకమ్మ ఆటలు నిర్వహించడం జరుగుతుందన్నారు.
ఇది పద్మశాలియులకు మరొక దసరా అని అన్నారు.రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న పద్మశాలియులందరు కుటుంబ సమేతంగా తరలి రావాలని పిలుపునిచ్చారు. పద్మశాలియుల ఐక్యతను సామాజనికి చాటి చెప్పాలన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న పద్మశాలి ప్రజాప్రతినిధులు అందరూ హాజరై దసరా మేళాను విజయవంతం చేయాలన్నారు.

## రాష్ట్రంలో సామాన్య ప్రజలు జీవించడం అతి కష్టతరం..

### భారత జాతీయ మహిళా సమాఖ్య రాష్ట్ర సహాయ కార్యదర్శి ఎండి. పై మీద..

**ఎల్బీనగర్,(ప్రజావినికిడి):**

అధిక ధరలతో సతమతమవుతున్న సామాన్య ప్రజానీకంబియ్యము ధర వింటే భయం వేస్తుంది అనే విధంగా ప్రస్తుత పరిస్థితి..ప్రస్తుతం రాష్ట్రంలో అన్ని ధరల పెంపు కార్యక్రమం,అయిపోయింది. ఇప్పుడు ప్రస్తుత కాలంలో కనీసం పేదవాడు మూడు పూటలా అన్నం కారం వేసుకొని తినే పరిస్థితి లేకుండా ఈ ఒక నెల లోపల ఒక క్వింటాల్ బియ్యం ధర దాదాపు తొమ్మిది వేలకు చేరువగా ఉంటే సామాన్యుల పరిస్థితి ఏంటి డిజిల్ పెట్రోల్ మంచి నూనె ఉప్పులు, పప్పులు సబ్బులు, షాంపూలు కూరగాయలు నిత్యవసర వస్తువులన్నిటి పైన ధరల భారం మోపిన,రాష్ట్ర కేంద్ర ప్రభుత్వాలు, పేదలకు మూడు పూటలు అన్నం తినే అర్హత కూడా లేకుండా చేసిన ఈ ప్రభుత్వాలు స్కూల్ ఫీజులని హాస్పిటల్ ఫీజులని బట్టలు వాహనాలు అన్ని రకాలుగా (జీఎస్టీ) పేరులతో,ప్రజల రక్తం పీల్చి విప్పిచేస్తున్న పరిస్థితులు ప్రస్తుతం కనిపిస్తున్నాయి రాబోయే రోజులలో ఆకలి చావులు తప్పవు ప్రస్తుతం రాష్ట్రంలో బియ్యం ధర కొండెక్కింది ప్రభుత్వం నిమ్మకు నీరత్తేవిధంగా వ్యవహరిస్తుందని వీటికి కారణం రైస్ మిల్ యజమానులు ఉద్దేశపూర్వకంగా కృత్రిమ కొరత సృష్టిస్తున్నారని బయట ఆరోపణలు ఉన్నాయి అదేవిధంగా ఉంటే ప్రభుత్వం వెంటనే స్పందించి విజిలెన్స్ దాడులు జరిపి అలాంటి వారి పైన చర్య తీసుకుని మళ్లీ బియ్యం ధర అందుబాటులో ఉంచే విధంగా చూడాల్సిన బాధ్యత ప్రభుత్వం పైన ఉంది అదేవిధంగా రేషన్ షాపుల ద్వారా,16,రకాల నిత్యవసర సరుకులు రేషన్ షాపుల ద్వారానే అందించాలని లేనియెడల మహిళలందరినీ ఏకం చేసి అధిక ధరలకు వ్యతిరేకంగా కార్యక్రమాలు నిర్వహిస్తామని చెప్పడం జరిగింది.భారత జాతీయ మహిళా సమాఖ్య రాష్ట్ర సహాయ కార్యదర్శి ఎండి. పై మీద, డిమాండ్ చేశారు

## చైతన్య వికాస్ మహిళా సహకార పొదుపు పరపతి సంఘం

# 20వ వార్షికోత్సవ వేడుకల్లో పాల్గొన్నఎమ్మెల్యే సుధీర్ రెడ్డి

**ఎల్బీనగర్, (ప్రజావినికిడి):** వనస్థలిపురం డివిజన్ పరిధిలోని చింతలకుంట సమీపంలో ఆర్.టీ.సీ.కాలనీ కమ్యూనిటీ హాల్ నందు చైతన్య వికాస్ మహిళా సహకార పొదుపు పరపతి సంఘం 20వ వార్షికోత్సవ వేడుకల్లో ముఖ్య అతిధిగా పాల్గొన్న ఎల్బీనగర్ ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి
ఎల్బీనగర్ నియోజకవర్గ పరిధిలోని చింతలకుంట చెక్‌పోస్ట్ వద్ద చైతన్య వికాస్ మహిళా సహకార పొదుపు పరపతి సంఘం లిమిటెడ్ 20వ వార్షికోత్సవ వేడుకలను నిర్వహిస్తోంది.ఈ సందర్భంగా సుధీర్ రెడ్డి
మాట్లాడుతూ, మహిళల ఆర్థిక స్వావలంబన,పొదుపు అలవాట్ల పెంపుదల,పరస్పర సహకారం వంటి లక్ష్యాలతో మహిళా సహకార సంఘాలు నిర్వహిస్తున్న సేవలు అభినందనీయమైనవి.మహిళలు ఆర్థికంగా అభివృద్ధి



సాధిస్తూ,కుటుంబాల అభ్యున్నతితో పాటు సమాజ అభివృద్ధిలోనూ భాగస్వాములు కావడం ఎంతో సంతోషకరం.సంఘం మరిన్ని విజయాలు సాధిస్తూ

మహిళల సంక్షేమం అదేవిదంగా ఆర్థిక అభివృద్ధికి నిరంతరం కృషి చేయాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో పలు మహిళా సంఘాలు పాల్గొన్నారు.

ప్రజా వినికిడి
మా అక్షరం-మీ ఆయుధం
తెలుగు దినపత్రిక



## రంగారెడ్డి జిల్లాకలెక్టరేట్‌లో ఘనంగా సర్దార్ వల్లభాయ్ పటేల్ 151వ జయంతి వేడుకలు

**రంగారెడ్డి,(ప్రజావినికిడి):**
దేశ సమగ్రత, ఐక్యత, సమైక్యతను కాపాడేందుకు ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా వ్యవహరించాలని,జాతీయ ఐక్యతా స్ఫూర్తిని పెంపొందిస్తూ దేశ సమగ్రతను పరిరక్షించేందుకు నిరంతరం కృషి చేయాలని జిల్లా కలెక్టర్ అన్నారు. శనివారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ భవనంలోని సమావేశ మందిరంలో భారత ఉక్కుమనిషి, స్వాతంత్ర్య సమరయోధుడు, భారత తొలి ఉప ప్రధానమంత్రి, తొలి హోంమంత్రి సర్దార్ వల్లభాయ్ పటేల్ 151వ జయంతిని పురస్కరించుకొని జాతీయ ఐక్యతా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి పాల్గొని సర్దార్ వల్లభభాయ్ పటేల్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, సర్దార్ వల్లభాయ్ పటేల్ దేశ ఐక్యత, సమగ్రతకు ప్రతీకగా నిలిచారని, స్వాతంత్ర్యం అనంతరం దేశంలోని 500కు పైగా సంస్థానాలను భారతదేశంలో విలీనం చేసి, జాతీయ సమైక్యతను బలోపేతం చేయడంలో కీలక పాత్ర పోషించారని తెలిపారు. దేశాన్ని ఐక్యంగా, బలంగా తీర్చిదిద్దడంలో ఆయన చూపిన నాయకత్వం, దూరదృష్టి, దేశభక్తి చిరస్మరణీయమని అన్నారు. దేశ స్వాతంత్ర్య ఉద్యమంలో సర్దార్ వల్లభాయ్ పటేల్ పోషించిన కీలక పాత్రను, స్వాతంత్ర్యం అనంతరం దేశ సమైక్యత కోసం చేసిన విశేష కృషిని ఈ సందర్భంగా స్మరించుకున్నారుఆయన ఆశయాలు, ఆదర్శాలు నేటి తరానికి స్ఫూర్తిదాయకమని,దేశ ఐక్యత, సమగ్రత, భద్రతను కాపాడుకోవడం ప్రతి పౌరుడి బాధ్యత అని తెలిపారు. సర్దార్ వల్లభభాయ్ పటేల్ ఆశయాలను ఆదర్శంగా తీసుకొని ప్రజలకు సమర్థవంతమైన సేవలు అందిస్తూ, దేశ అభివృద్ధి, జాతీయ సమైక్యతకు ప్రతి ఒక్కరూ తమ వంతు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ సూచించారు. జాతీయ ఐక్యతా దినోత్సవం సందర్భంగా జిల్లా కలెక్టర్, అధికారులు, ఉద్యోగులు, సిబ్బందిచే దేశ ఐక్యత,సమగ్రత, భద్రతను కాపాడేందుకు అంకితభావంతో పనిచేస్తామని, ప్రజల మధ్య సోదరభావం, సామరస్యం, ఐక్యతను పెంపొందించేందుకు కృషి చేస్తామని జాతీయ ఐక్యతా ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో కలెక్టరేట్ లోని వివిధ శాఖల అధికారులు, ఉద్యోగులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ‘సర్’ లోపాలపై సుప్రీం అసహనం

**అక్టోబర్ 31,(ప్రజావినికిడి):**

ఎట్టకేలకు కోట్లాదిమంది ఓటర్లు, లక్షలాదిమంది యువత, ప్రతిపక్షపార్టీలు గత ఏడాదికిపైగా ఓటర్ల జాబితాల ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియ లోని అవకతవకలపై చేస్తున్న న్యాయపోరాటం సుప్రీం కోర్టు పరిగణనలోకి రావడం చెప్పుకోదగిన అంశం. ఈ ప్రక్రియ అన్యాయమైనది, చట్టవిరుద్ధమైనది, రాజ్యాంగ విరుద్ధమైనది, ప్రజాస్వామ్య స్ఫూర్తికి వ్యతిరేకమైనదని ఓటర్లు, యువత, ప్రతిపక్ష పార్టీలు ఆరోపిస్తున్నాయి. సుప్రీం కోర్టు ఇదే విధంగా ముందుగానే స్పందించి ఉంటే ప్రజాస్వామ్యాన్ని కాపాడేందుకు పోరాడుతున్న వారికి ఎదురైన ఎన్నో ఇబ్బందులు, అనవసరమైన బాధలు తప్పి ఉండేవి. అంతేకాకుండా ఈ కాలంలో జరిగిన ఎన్నికలు ప్రజల నిజమైన అభిప్రాయాన్ని, వారు తమ పాలకులుగా ఎవరిని ఎన్నుకోవాలనుకుంటున్నారో వారి నిర్ణయాలను మరింత కచ్చితంగా ప్రతిబింబించి ఉండేవి. ఢిల్లీలో చేపట్టిన ‘సర్’ ప్రక్రియకు సంబంధించి దాఖలైన పిటిషన్‌పై బుధవారం విచారణ సందర్భంగా సుప్రీం కోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్ నేతృత్వం లోని ధర్మాసనం ఎన్నికల సంఘాన్ని కొన్ని కీలక ప్రశ్నలు అడిగింది. ఇప్పటికే ఓటరుగా నమోదైన వ్యక్తి ఏ కారణం చేతనో ఎన్యుమరేషన్ ఫారాన్ని తిరిగి ఎన్నికల సంఘానికి సమర్పించకపోతే అతని ఓటు హక్కును శాశ్వతంగా రద్దు చేస్తారా? ఓటరు జాబితా నుంచి తొలగించిన వ్యక్తులను మళ్లీ ఫారం 6 నింపి కొత్త ఓటర్లుగా దరఖాస్తు చేసుకోవాలని కోరడం తప్పు కాదా? ఎవరైనా ఓటరు తన నివాసం చిరునామా మార్చుకుంటే ఆ కొత్త చిరునామా వివరాలను మాత్రమే తెలియజేసే అవకాశం ఎందుకు ఇవ్వకూడదు? ఎన్యూమరేషన్ ఫారాలను సమయానికి సమర్పించలేదని ఓటర్ల జాబితానుంచి తొలగించబడిన వ్యక్తులు, ఆ తర్వాత అదే ఫారాలను సమర్పించే అవకాశం ఎందుకు కల్పించకూడదు? అని అభ్యంతరాలు లేవదీసింది. అలాగే చట్టం నిర్దేశించిన పరిధిని మించి ఫారం6 లో మార్పులు చేయడానికి ఎన్నికల సంఘానికి ఏ అధికారం ఉందని నిలదీసింది. ప్రస్తుతం జరుగుతున్న ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియలో భాగంగా, ఢిల్లీ లోని మొత్తం 1.45 కోట్ల మంది ఓటర్లలో సుమారు 47లక్షల మంది పేర్లు ముసాయిదా ఓటర్ల జాబితానుంచి తొలగించబడ్డాయి. ఈ 47లక్షల మంది ఓటర్లను తిరిగి సంప్రదించేందుకు, వారి వివరాలను నిర్ధారించేందుకు ప్రత్యేక విధానాన్ని రూపొందించాలని సుప్రీం కోర్టు ఎన్నికల సంఘాన్ని ఆదేశించింది. ప్రస్తుత ప్రత్యేక సమగ్ర ఓటర్ల జాబితా సవరణ (సర్) విధానంలో లోపం ఏమిటంటే ఓటర్ల నమోదు బాధ్యతను ప్రభుత్వం నుంచి ఓటర్ల బాధ్యతగా మార్చడం. ఒక వ్యక్తి కేవలం నివాసం మాత్రమే మార్చుకున్నా ఓటర్ల జాబితానుంచి అతని పేరును తొలగించేస్తున్నారు. బీహార్‌లో ముసాయిదా ఓటర్ల జాబితానుంచి తొలగించిన పేర్లలో 55% మంది ‘చిరునామా మార్చుకున్నారు’, లేదా ‘అందుబాటులో లేరు’ అనే కారణాలతో తొలగించబడ్డారు. ఈ పరిస్థితి సర్ మూడో దశలోని రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాల్లో 72 శాతానికి పెరిగింది. ఇవే కారణాలతో కర్ణాటకలో సుమారు 84లక్షల మంది ఓటర్ల పేర్లను తొలగించారు. అయితే అభ్యంతరాలు, క్లెయిమ్‌ల దశలో కొత్త ఓటర్లతో కలిపి నికరంగా కేవలం 8.2లక్షల మందిని మాత్రమే జాబితాలో తిరిగి చేర్చారు. నివాసం మార్చుకున్న ఓటర్లను కొత్త ఓటర్లుగా మళ్లీ దరఖాస్తు చేసుకోమని కోరడం వల్ల ఎన్నికల సంఘం చారిత్రాత్మక లక్ష్యమైన ఓటు హక్కును విస్తరించే విధానం దెబ్బతింటుంది. 2002 03లో ఓటర్ల జాబితా సవరణ సమయంలో ఓటర్లు నివాసం మార్చుకుంటే ఆ కొత్త నివాసానికి అధికారులు వెళ్లి అక్కడే ఓటర్లుగా నమోదు చేసేవారు. అదే సమయంలో వారి పాత ఓటరు నమోదు వివరాలను ముఖ్య ఎన్నికల అధికారి సమన్వయం చేసి సరిచూసేవారు. గతంలో ప్రభుత్వం, ఎన్నికల అధికారులు ఓటర్లను గుర్తించి వారి పేర్లను జాబితాలో చేర్చే బాధ్యత తీసుకునేవారు. కానీ ఇప్పుడు సర్ విధానంలో ఓటర్లే తమ పేర్లను తిరిగి నమోదు చేసుకోవాల్సిన పరిస్థితి ఏర్పడుతోంది. ఓటర్ల అర్హతను వారి కుటుంబ సభ్యుల సంఖ్య లేదా ఓటరుకు, వారి తల్లిదండ్రులకు మధ్య ఉన్న వయస్సు వ్యత్యాసం ఆధారంగా నిర్ణయించాలని ఏ చట్టం లేదా నిబంధన చెప్పడం లేదు. కానీ ఎన్నికల సంఘం ఇలాంటి అంశాల ఆధారంగా కొన్ని అసంబద్ధమైన, కంప్యూటర్ అల్గారిథమ్‌ల ఆధారిత ‘తార్కిక వ్యత్యాసాల తనిఖీలను’ చేపట్టింది. పశ్చిమబెంగాల్‌లో ఇలాంటి తనిఖీల కారణంగా 22లక్షల మంది ఓటు హక్కును కోల్పోవడం అత్యంత బాధాకరం. వీరంతా తమకు న్యాయం చేయాలని కోరుతూ కోర్టు ట్రిబ్యునళ్లను ఆశ్రయించారు. అలాగే ఢిల్లీలో ముస్లింలను ఇతరులతో పోలిస్తే ఎక్కువ సంఖ్యలో అనుమానాస్పద ఓటర్లుగా గుర్తించారు. ఓటర్ల అర్హతను నిర్ణయించడానికి ఎన్నికల సంఘం అనుసరిస్తున్న ‘తార్కిక వ్యత్యాసాల తనిఖీలకు చట్టబద్ధమైన ఆధారం ఉందా లేదా అనే విషయాన్ని కోర్టు తేల్చాలి. కోర్టు కేవలం ఓటరు నమోదు గడువును పొడిగించడం, ప్రాంతాల వారీ ముద్రించిన ఓటర్ల జాబితాలను ప్రదర్శించడం వంటి తాత్కాలిక పరిపాలనా పరిష్కారాలను మాత్రమే సూచించకూడదు. ఓటు హక్కు ప్రజాస్వామ్యానికి పునాది. లక్షలాది మంది ఓటర్లు తమ ఓటు హక్కును కోల్పోయారని ఆరోపణలు ఎదురవుతున్న నేపథ్యంలో సుప్రీం కోర్టు జోక్యం చేసుకుని ఓటు హక్కును కాపాడాలని, దేశ ప్రజాస్వామ్య వ్యవస్థపై ఇంత తీవ్రమైన దెబ్బకొట్టిన ఎన్నికల సంఘాన్ని, ఆ సంఘాన్ని నిర్వహిస్తున్న బాధ్యులైన అధికారులను జవాబుదారీగా నిలబెట్టాలన్న అభిప్రాయం ఓటర్లలో కనిపిస్తోంది. అలాగే ప్రస్తుత ప్రత్యేక సమగ్ర ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియను రద్దు చేసి, మొదటి నుంచి మళ్లీ ఈ ప్రకియను ప్రారంభించాలన్న వాదన వినిపిస్తోంది.

# గెలిచినా దొంగ ఓట్లే అంటరు

**అక్టోబర్ 31,(ప్రజావినికిడి):**
కేంద్ర హోం మంత్రి అమిత్ షా గత వారం ఢిల్లీలో మాట్లాడుతూ, మరో 30 సంవత్సరాల పాటు బిజెపియే గెలుస్తుందని ధీమాగా ప్రకటించారు. అధికారం కోసం ప్రతిపక్షాలు కలలు కనవద్దన్నారు. ఆయన మాటలను బహుశా సందేహించనక్కర లేదేమో. ఎందుకంటే, ఓటర్ల జాబితాల నుంచి కోట్లాది మందిని తొలగించి, లక్షలాది మందిని అక్రమంగా చేర్చుతున్నట్లు వెలుగులోకి వస్తున్నపుడు ఎట్లా సందేహించగలం? అయితే అమిత్ షా గాని, ప్రధాని మోడీగాని, సంఘ్ పరివార్ గాని ఒకటి తెలుసుకోవాలి. వారు గెలిచినా అది దొంగ ఓట్లతో గెలవడమేననే అభిప్రాయం ఇప్పటికే స్థిర పడిపోయింది. ‘సర్’ అవకతవకలు పొరపాటున జరుగుతున్నవో, చెదురు మదురైనవో కావు. ఉద్దేశపూర్వకంగా చేస్తున్నవనటానికి ఆధారాలు ఇప్పటికే కుప్పతెప్పలుగా బయటకు వచ్చాయి. ఇంకా వస్తూనే ఉన్నాయి. ఆ విషయమై ప్రజలనుంచి ఎన్ని ప్రశ్నలు ఎదురవుతున్నా మోడీ ప్రభుత్వపు దబాయింపులు, అధికార పక్షంనుంచీ, ఎన్నికల సంఘం నుంచి బుకాయింపులు, ఎదురు దాడులు, పోలీసులతో అణచివేతలు మినహా సవ్యమైన సమాధానాలు లేకపోవటాన్ని దేశమంతా చూస్తున్నది. అటువంటపుడు, అమిత్ షా ధీమాను నమ్మకుండా ఎట్లుండగలము. బిజెపి గెలుపు దొంగ ఓట్లతోనని భావించకపోవటం ఎట్లా సాధ్యమవుతుంది. ప్రముఖ ఆర్‌టిఐ యాక్టివిస్టు అంజలి భరద్వాజ్, ‘సర్’ ప్రక్రియను జరిపించాలన్న నిర్ణయం ఎవరిదంటూ ఇటీవల కేంద్ర ఎన్నికల సంఘానికి ఒక ప్రశ్న పంపారు. అందుకు ఆ సంఘం ప్రిన్సిపాల్ సెక్రటరీ జవాబిస్తూ, అది తమ నిర్ణయం కాదన్నారు. ఈ విషయాన్ని ఆమె జంతర్ మంతర్ వద్ద వెల్లడించటంతో అందరూ ఉలికి పడ్డారు. ఎన్నికల సంఘం చట్ట ప్రకారం స్వతంత్రమైన రాజ్యాంగ సంస్థ. వారికి ప్రభుత్వం ఎటువంటి ఆదేశాలు, నిర్దేశనలు, సూచనలు ఇచ్చేందుకు వీలు లేదు. విజ్ఞాపనలు మాత్రం చేయవచ్చు. ఆ పని ఏ పార్టీ అయినా, సంస్థ అయినా, వ్యక్తులైనా చేయవచ్చు. ‘సర్’ వంటి అత్యంత కీలకమైన ప్రక్రియ గురించిన నిర్ణయం మాత్రం ఎన్నికల సంఘం తీసుకోవలసిందే. మరి ఆ నిర్ణయం తమది కాదని సంఘం ప్రిన్సిపాల్ కార్యదర్శి లిఖితపూర్వక సమాధానం ఇచ్చారంగే దాని అర్థం ఏమవుతుంది? మరెవరో నిర్ణయించారని, దానిని కమిషన్ అమలు పరిచిందని. అటువంటి నిర్ణయం తీసుకోగల శక్తి, స్థాయి ఎవరికి ఉంటుంది? ఆ నిర్ణయాన్ని అమలు చేయించగలది ఎవరు? పెద్దగా ఊహించనక్కర లేదు. గమనించవలసిందేమంటే, అంజలి భరద్వాజ్ ఈ విషయం వెల్లడించి వారం రోజులయింది. కాని ఇంతవరకు ఎన్నికల సంఘం ఆ మాటను ఖండించలేదు. దీనంతటిని బట్టి, ‘సర్’ నిర్ణయం మోడీ ప్రభుత్వానిదని భావించకతప్పదు. ఇంతకూ అటువంటి కీలకమైన నిర్ణయం ఎందుకు తీసుకున్నట్లు? ఇందుకు సమాధానాన్ని కూడా పెద్దగా ఊహించనక్కరలేదు. ఈ మలుపు, అందరూ ఇప్పటికే మాట్లాడుతున్నట్లు, బిజెపి

లోక్‌సభ సీట్లు 2024 ఎన్నికలలో తగ్గి, స్వంత మెజారిటీని కోల్పోయి, ఇతర పార్టీలపై ఆధారపడక తప్పని దుస్థితి ఏర్పడటంతో మొదలైంది. మామూలుగా ఇతరులతో కలిసి ఎన్‌డిఎ కూటమిని ఏర్పాటు చేయటం వేరు. అది వాజపేయి కాలం నుంచి ఉన్నదే. కాని, రెండు సార్లు (2014, 2019) వచ్చిన స్వంత మెజారిటీ 2024లో పోవటం భూకంపం వంటిది. ఆ స్థితి రాజకీయంగానే ఆందోళనకరం కాగా, మోడీ వంటి అ ప్రజాస్వామికునికి, అహంభావికి అది అవమానకరం కూడా అయిందనాలి. పరిస్థితి అదే విధంగా కొనసాగితే ఏమైనా జరగవచ్చు. అందువల్ల మొదలైంది క్రీడ. 2024 లోక్‌సభ తర్వాత జరిగిన అసెంబ్లీ ఎన్నికలలో వీలైనన్ని గెలవనట్లయితే 2029 లోక్‌సభ నాటికి ప్రమాదం ముంచుకు వచ్చినట్లే. ఆ విధంగా ‘సర్’ పన్నాగం రూపు తీసుకుంది. అంజలి భరద్వాజ్ ఆర్‌టిఐ ప్రశ్నకు వచ్చిన సమాధానాన్ని గమనించినపుడు, ‘సర్’ నిర్ణయంతో పాటు అందులో భాగంగా ఎటువంటి అక్రమాలు జరగాలనే దంతా మోడీ యంత్రాంగమే ప్రణాళిక రచించి, ఎన్నికల సంఘం ద్వారా అమలు చేయించిందనే అభిప్రాయం అనివార్యంగా కలుగుతుంది. ఈ విషయమై అనుమానాలు, విమర్శలు ఎన్ని ఉండినా, కొన్ని ఆధారాలు తరచు వెల్లడి అవుతున్నా, ముగ్గురు ఎన్నికల కమిషనర్లలో ఇద్దరి అభ్యంతరాలు అకస్మాత్తుగా వెలుగులోకి రావటంతో తుఫాను మొదలు కావటం తెలిసిందే. ప్రభుత్వం తేలుకుట్టిన దొంగవలె అసలు ప్రశ్నపై మౌనం వహించి, ఒక నికార్సయిన నియంతవలె అణచివేత చర్యలు మొదలుపెట్టింది. ఆర్‌టిఐ ప్రశ్న జవాబుల వంటివే పలు ఉదంతాలు పాముల పుట్ట బద్దలైనట్లు ఇంకా బయటపడుతున్నాయి. తాజా కేసు ఉత్తర ప్రదేశ్‌లోని పిలిభిత్ అసెంబ్లీ నియోజక వర్గానికి సంబంధించినది. ఓటర్ల తుది జాబితా ప్రకటితమైన తర్వాత అందులోని పేర్లను, ఓటర్ల పేర్లను పోల్చిచూడగా పదివేలకు పైగా పేర్లు పొరపాటుగా కనిపించాయి. అనగా వారు ఓటు వేయలేకపోయారన్న మాట. అక్కడ బిజెపి అభ్యర్థి కేవలం రెండు వేల ఓట్లతో గెలిచాడు. ఈ అవకతవకలను ఓటర్ల పక్షాన లాయర్లు కనుగొని ఫిర్యాదు చేయటంతో, ఇద్దరు అధికారులు, ఒక ఆపరేటర్ కలిసి ఆ పని చేసినట్లు వెల్లడైంది. వారిపై చర్యలు సరే. కాని ఆ ఎన్నిక ఫలితం మాటేమిటి? 2024 లోక్‌సభ తర్వాత బిజెపి గెలిచిన యుపితోపాటు బీహార్, మహారాష్ట్ర, హర్యానా, ఢిల్లీ, పశ్చిమబెంగాల్ అన్నీ దొంగ ఓట్ల విజయాలేనన్న మాట. బెంగాల్‌లోనూ ఓట్లు కోల్పోయిన కొందరు ట్రిబ్యునల్స్‌కు అప్పీలు చేయగా, అందులో సుమారు 90 శాతం తీర్పులు వారికి అనుకూలంగా రావటం తెలిసిందే. ఇటీవలనైతే ఫారం 7, ఫారం 8 అక్రమాలు వరుసగా వెల్లడవుతున్నాయి. బతికున్న వారిని చనిపోయినట్లు చూపుతూ, ఇల్లు మారకున్నా మారినట్లు చెప్తూ, ఉన్న ఓటర్లపై అభ్యంతరాలున్నట్లు వారికి తెలియకుండా మరెవరో దరఖాస్తు చేయగా అధికారులు విచారణ జరపకుండా ఓట్లను రద్దు చేస్తూ పోవటాలు జరుగుతున్నాయి. ఈ పని చేస్తున్నదంతా బిజెపి నాయకులు. అందుకు గురవుతున్నది అధికంగా ముస్లిములు. ఇవన్నీ సముద్రంలో నీటిబొట్టు వంటివని, మొత్తం తొలగించిన ఓట్లు 13 కోట్లన్న లెక్క తేలటంతో అందరికీ అర్థమైపోయింది. ఇది ఇంకా తుది సంఖ్య కాకపోవటం గమనించదగ్గది. ఇందులో నిజంగానే చనిపోయినవారు, అడ్రసులు మారినవారు ఉన్నారని కొన్ని లెక్కలు చెప్తున్నారు. ఆ లెక్కలలో నిజాయితీ ఎంతనో తేలేది ఎట్లా? పైగా, కమిషన్ చెప్తున్న లెక్కలన్నీ కూడినా 13 కోట్లలో సగమైనా కావటం లేదు. మరి కొన్ని రాష్ట్రాల సోకాల్డ్ తుది జాబితాలు ఇంకా ప్రకటించవలసి ఉన్నది కూడా. మొత్తం మీద అమిత్ షా ధీమాకైతే ఆధారాలు చాలానే కనిపిస్తున్నాయి. 2029 ఎన్నికల నాటికి ఈ ‘సర్’ వ్యవహారం ఎట్లా తేలేదీ చెప్పలేముగాని, ప్రజలూ, ప్రతిపక్షాలు, యువతంర ఎన్నెన్ని ఆందోళనలు జరిపినా లెక్కచేయక, వారిని అణచివేస్తూ ముందుకు సాగుతున మోడీ ప్రభుత్వం, అమిత్ షా ధీమాగా ప్రకటించినట్లు తిరిగి అధికారానికి వస్తే ఆశ్చర్య పడనక్కర లేదేమో. ఒకసారి కాదు. మరొక 30 సంవత్సరాల పాటు. అయితే, 2024 తర్వాతి అసెంబ్లీ విజయాలన్నీ దొంగ ఓట్లతోనేనని ప్రజలకు ఈసరికి అర్థమైనందున, 2029 లోక్‌సభ గెలిచినా అది తిరిగి దొంగ ఓట్లతోనేననటంలో ఎవరికీ సందేశం ఉండబోదు. ఒక మహత్తర సంస్కృతి గురించి మాట్లాడే సంఘ్ పరివార్‌కు, ఒక ‘విశ్వగురు’ చిత్రాన్ని ఆకాశానికి ఎత్తి పట్టుకునే బిజెపి పార్టీకి, దేశాన్ని అపూర్వమైన రీతిలో అత్యద్భుతమైన రీతిలో అభివృద్ధి పరుస్తున్నట్లు చాటుకునే ప్రభుత్వానికి, చివరకు దొంగ ఓట్లతో, ప్రజలను అణచివేస్తూ గెలవవలసిన దుస్థితి ప్రాప్తించి ఒందంటే, వారిని చూసి దేశమే సిగ్గుపడవలసి వస్తున్నది.

# కార్మికుల రక్షా కవచం ఎఐటియుసి

**అక్టోబర్ 31,(ప్రజావినికిడి):**
భారతదేశ కార్మికోద్యమ చరిత్రలో ఆల్ ఇండియా ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ (ఎఐటియుసి)కు ప్రత్యేక స్థానం ఉంది. బ్రిటిష్ సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా దేశస్వాతంత్ర పోరాటంలో ప్రముఖ పాత్ర వహించింది. దేశపారిశ్రామిక అభివృద్ధిలో కార్మికుల శ్రమకు గుర్తింపు లభించాలంటే వారి సమస్యలపై సంఘటిత పోరాటం అవసరమనే భావనకు ఎఐటియుసి చరిత్ర నిదర్శనం. 1917లో రష్యాలో అక్టోబర్ విప్లవానంతరం వివిధ దేశాలలో అప్పటికే వివిధ పరిశ్రమలలో పనిచేయు కార్మిక వర్గం తక్కువ వేతనాలు, సుదీర్ఘ పనిగంటలు, ప్రమాదకరమైన పని పరిస్థితులు, కనీస సౌకర్యాల లేమితో సతమతమయ్యేవారు. దేశంలో వివిధ ప్రాంతాల్లో విడివిడిగా సాగుతున్న కార్మిక పోరాటాలను జాతీయస్థాయిలో సమన్వయం చేయాలనే లక్ష్యంతో 1920 అక్టోబర్ 31న బొంబాయిలో ఎఐటియుసి ఏర్పడింది. ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధుడు లాలా లజపతిరాయ ఎఐటియుసి తొలి అధ్యక్షుడిగా బాధ్యతలు చేపట్టారు. జోసెఫ్ బాప్టిస్టా, ఎన్ ఎం జోషి, దివాన్ చమన్ లాల్ వంటి నాయకులు సంస్థ నిర్మాణంలో కీలక పాత్ర పోషించారు. 1927 లో ఈ సంస్థకు అధ్యక్షులుగా జవహర్ లాల్ నెహ్రూ, సుభాష్ చంద్రబోస్, వి వి. గిరి లాంటి స్వాతంత్ర్య యోధులు అధ్యక్షులుగా కొనసాగారు. కార్మిక సమస్యలను జాతీయ రాజకీయాల చర్చలోకి తీసుకురావడం, కార్మికులకు సంఘటిత శక్తి అవసరాన్ని చాటడం ఈ సంస్థ ప్రారంభ దశలో ప్రధాన లక్ష్యాలుగా నిలిచాయి. ఉద్యమ కాలంలో కార్మిక హక్కులు, జాతీయ స్వాతంత్ర్యం, సామాజిక సమానత్వం వంటి అంశాలు పరస్పరం ముడిపడ్డాయి. అనంతరం వేతనాలు, పని పరిస్థితులు, కార్మిక చట్టాలు, సామాజిక భద్రత, ప్రభుత్వ రంగ పరిశ్రమల పరిరక్షణ వంటి అంశాలపై ఎఐటియుసి తన కార్యకలాపాలను కొనసాగించింది. కార్మిక సంఘాల మధ్య వివాదాస్పదమైన భేదాలు, చీలికలు ఉన్నప్పటికీ భారత కార్గో చరిత్రలో ఈ సంస్థ పాత్ర ప్రాధాన్యాన్ని సంతరించుకుంది. హైదరాబాద్ రాష్ట్ర సంస్థానంలో రాజకీయాల పైన, సంఘాల పైన నిషేధం ఉన్న నేపథ్యంలో ఆలస్యంగా 1939 లో ఆల్

హైదరాబాద్ ట్రేడ్ యూనియన్ ద్వారా కార్మిక సంఘాల నిర్మాణం, ఉద్యమాలు విస్తరణకు మఖ్దుం మొహియుద్దిన్, రాజ్ బహదూర్ గౌర్ వంటి నాయకులు కృషి చేశారు. ఈ దశాబ్ద కాలంలో ఎఐటియుసి కార్మికుల హక్కులకై సుదీర్ఘ కాలంగా పోరాడుతూ కార్మికవర్గ హక్కులను కాపాడుకుంటూ వస్తుంది. ప్రస్తుతం కేంద్రంలో ఉన్న ఎన్‌డిఎ ప్రభుత్వం కార్మిక వర్గం పోరాడి సాధించుకున్న 29 చట్టాలను.. కార్పొరేట్ పెట్టుబడిదారులకు అనుకూలంగా నాలుగు కోడలుగా మార్చడం జరిగింది. కార్మిక హక్కులపై దాడులకు ప్రోత్సహిస్తున్నారు. కార్మిక సంఘాలు పెట్టుకోలేని పరిస్థితి. ఈ పరిస్థితుల్లో కార్మికులు మరింత సంఘటిత శక్తిగా ఉద్యమాలకు సిద్ధం కావలసిన అవసరమున్నది. రెండవ వైపు నరేంద్ర మోడీ నాయకత్వంలోని బిజెపి ప్రభుత్వం, భావ ప్రకటన స్వేచ్ఛ, భిన్నాభిప్రాయాలు వ్యక్తం చేసే హక్కు, మతాలు, సంస్కృతులు, భాషల బహుళత్వ హక్కు వంటి భారత రాజ్యాంగంలోని మూల విలువల పైన నిరంతరంగా, ప్రణాళికబద్ధంగా దాడి చేస్తున్నది. ఇప్పుడు ఈ దాడి, మన సొంత దేశంలో మనకు నచ్చిన ప్రభుత్వాన్ని ఎన్నుకోవడానికి, మెరుగైన జీవితం కోసం మన అంచనాలను అందుకునే ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసుకోవడానికి ఓటరుగా మారే హక్కుపై స్పష్టంగా, నిస్సందేహంగా బట్టబయలైంది. స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం విదేశీ కార్పొరేట్లకు వివిధ మార్గాల ద్వారా భారీ అవినీతికి పాల్పడుతూన్నది. రోజురోజుకు పట్టుకోల్పోతున్న తరుణంలో ఓటర్లకు వారి రాజ్యాంగబద్ధమైన ఓటు హక్కును హరించడానికి మోడీ ప్రభుత్వం ఎన్నికల సంఘాన్ని ఒక సాధనంగా ఉపయోగించుకుంటున్నది. అందుకే ‘ఓట్ చోర్ గద్ది చోడ్’ అని నినాదం ఊపందుకుంది. ఇది భారత రాజ్యాంగాన్ని పరిరక్షించే పోరాటం. ప్రజలను రక్షించడమే లక్ష్యంగా సాగే పోరాటమనీ, ‘దేశాన్ని రక్షించండి’ అంటూ అక్టోబర్ 31వ తేదీని రక్షణ దినోత్సవంగా జరుపుకుంటున్నామని ఎఐటియుసి తన యూనియన్లకు పిలుపునిచ్చింది.

## ఇస్రో శాస్త్రవేత్తలకు జగన్ అభినందనలు

**అక్టోబర్ 31,(ప్రజావినికిడి):**

భారత అంతరిక్ష పరిశోధనా సంస్థ (ఇస్రో) మరో విజయాన్ని తన ఖాతాలో వేసుకుంది. జీఎస్ఎల్వీ-ఎఫ్18 రాకెట్ ను విజయవంతంగా ప్రయోగించి ఉపగ్రహాన్ని నిర్దేశిత కక్షలో ప్రవేశపెట్టింది. ఇస్రో ప్రయోగం విజయవంతం కావడంపై వైసీపీ అధినేత జగన్ హర్షం వ్యక్తం చేశారు. ఈ మేరకు ఇస్రో శాస్త్రవేత్తలు, ఇంజినీర్లకు ఆయన హృదయపూర్వక అభినందనలు తెలియజేశారు.ఎక్స్ వేదికగా జగన్ స్పందిస్తూ... "ఎన్వీఎస్-03 ఉపగ్రహాన్ని విజయవంతంగా ప్రయోగించిన ఇస్రో శాస్త్రవేత్తలు, ఇంజినీర్లకు హృదయపూర్వక అభినందనలు. స్వదేశీ నావిగేషన్ వ్యవస్థ 'నావిక్' బలోపేతంలో ఈ ప్రయోగం కీలక మైలురాయి. అత్యాధునిక అంతరిక్ష సాంకేతికతలో దేశ స్వావలంబనను మరింత బలోపేతం చేసే విజయం ఇది" అని ఆయన పేర్కొన్నారు.ప్రజలకు కీలక సేవలు అందించడంలో ఈ ఉపగ్రహం ముఖ్యమైన పాత్ర పోషిస్తుందని జగన్ అభిప్రాయపడ్డారు. "ఇస్రో శాస్త్రవేత్తల అంకితభావం, మేధస్సు, నిరంతర కృషి దేశానికే గర్వకారణం" అని ఆయన ప్రశంసించారు.
నిన్న రాత్రి శ్రీహరికోటలోని సతీశ్ ధావన్ స్పేస్ సెంటర్ నుంచి జీఎస్ఎల్వీ-ఎఫ్18 రాకెట్ ను ప్రయోగించారు. ఎన్వీఎస్-03 ఉపగ్రహంతో భారతదేశ నావిగేషన్ వ్యవస్థ మరింత పటిష్ఠం కానుంది.

## ఢిల్లీలో ఘోర అగ్నిప్రమాదం..

### ఫ్యాక్టరీలో నలుగురు సజీవ దహనం

**అక్టోబర్ 31,(ప్రజావినికిడి):**

దేశ రాజధాని ఢిల్లీలో భారీ అగ్నిప్రమాదం సంభవించింది. మంగోల్‌పురి ప్రాంతంలోని ఒక ఫ్యాక్టరీలో రాత్రి చోటుచేసుకున్న ఈ దుర్ఘటనలో నలుగురు కార్మికులు ప్రాణాలు కోల్పోగా, మరో ఇద్దరు తీవ్రంగా గాయపడ్డారు.వివరాల్లోకి వెళ్తే.. ఒక పాదరక్షల తయారీ పరిశ్రమ బేస్‌మెంట్‌లో ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. సమాచారం అందుకున్న వెంటనే అగ్నిమాపక సిబ్బంది 20 ఫైర్ ఇంజన్లతో ఘటనా స్థలానికి చేరుకుని మంటలను అదుపులోకి తెచ్చారు. ఫ్యాక్టరీలో చిక్కుకున్న మరో ఆరుగురిని రెస్క్యూ టీమ్ సురక్షితంగా బయటకు తీసుకువచ్చింది.
గాయపడిన వారిని చికిత్స నిమిత్తం సమీపంలోని ఆసుపత్రికి తరలించారు. ఫ్యాక్టరీలో పాదరక్షల తయారీకి వినియోగించే రబ్బరు నిల్వలు భారీగా ఉండటంతో మంటలు వేగంగా వ్యాపించాయని అధికారులు భావిస్తున్నారు. దట్టమైన పొగ కమ్ముకోవడంతో సహాయక చర్యలకు తీవ్ర అంతరాయం కలిగింది. ఈ ప్రమాదానికి గల ఖచ్చితమైన కారణాలు ఇంకా తెలియాల్సి ఉంది. ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు.

## మధ్యంతర ఎన్నికల్లో పరాభవం ఎదురైతే ఇరాన్‌కు మూడినట్లేనా? ట్రంప్ ప్లాన్స్ ఏంటి?

**అక్టోబర్ 31,(ప్రజావినికిడి):**

అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఇరాన్‌పై మరోసారి భారీ సైనిక చర్యకు దిగే అవకాశం ఉందని అంతర్జాతీయ మీడియాలో కథనాలు వెలువడుతున్నాయి. నవంబర్ 3న జరగనున్న అమెరికా మధ్యంతర ఎన్నికల్లో రిపబ్లికన్ పార్టీ ఘోర పరాజయం ఎదుర్కొంటే, ట్రంప్ మరింత దూకుడుగా వ్యవహరించే అవకాశం ఉందని ఓ అమెరికా అధికారి వెల్లడించినట్లు ఆక్సియోస్ కథనాన్ని ఉటంకిస్తూ న్యూస్18 పేర్కొంది. అయితే ఎన్నికల ఫలితాలు ఇరాన్‌పై నిర్ణయాలను ప్రభావితం చేయవని వైట్‌హౌస్ అధికారి ఈ వాదనను తోసిపుచ్చారు.
రిపబ్లికన్లు ఎన్నికల్లో భారీగా నష్టపోతే ట్రంప్ తన రాజకీయ ప్రతిష్ఠకు భంగం కలిగిందని భావించి ఏదైనా పెద్ద నిర్ణయం తీసుకోవచ్చని ఓ అమెరికా అధికారి చెప్పినట్లు నివేదిక తెలిపింది. ఈ సందేశాన్ని ఇరాన్ అధికారులకు కూడా చేరవేస్తున్నారని పేర్కొంది. ఒప్పందం కుదుర్చుకోవడానికి ఇదే సరైన సమయమని వారికి చెబుతున్నట్లు వివరించింది.మరోవైపు, అమెరికా-ఇరాన్ మధ్య చర్చలను తిరిగి ప్రారంభించేందుకు ఖతార్ మధ్యవర్తులు ప్రయత్నిస్తున్నారు. శుక్రవారం టెహ్రాన్‌లో 12 గంటలకు పైగా చర్చలు జరిపినట్లు సమాచారం. ఈ చర్చల్లో కొంత సానుకూల పురోగతి కనిపించిందని ఓ దౌత్యవేత్త పేర్కొన్నారు. శనివారం దోహాలోనూ చర్చలు కొనసాగనున్నాయి. అణు కార్యక్రమంపై రాయితీలు ఇవ్వాలని అమెరికా కోరుతుండగా.. ముందుగా నౌకాదళ దిగ్బంధనాన్ని ఎత్తివేయాలని, నిలిపివేసిన నిధులను విడుదల చేయాలని, చమురు విక్రయాలకు అనుమతించాలని ఇరాన్ డిమాండ్ చేస్తోంది. ట్రంప్ ఆదేశిస్తే 96 గంటల్లోనే ఇరాన్‌పై కొత్త సైనిక చర్యలు ప్రారంభించేందుకు అమెరికా బలగాలు సిద్ధంగా ఉన్నాయని ఇటీవల సీఎన్ఎన్ కథనం వెల్లడించింది. ఇరాన్‌లోని ఇంధన వనరులు, సైనిక స్థావరాలు, అణు కేంద్రాలు లక్ష్యంగా దాడులు జరిగే అవకాశం ఉందని అమెరికా అధికారులను ఉటంకించింది. అయితే తుది నిర్ణయం ట్రంప్ తీసుకోవాల్సి ఉందని స్పష్టం చేసింది. అమెరికా-ఇరాన్ మధ్య ఉద్రిక్తతలు కొనసాగుతున్న నేపథ్యంలో పశ్చిమాసియాలో మరోసారి యుద్ధ వాతావరణం నెలకొనే సూచనలు కనిపిస్తున్నాయి. అయితే దాడులకు సంబంధించి ట్రంప్ నుంచి ఇప్పటివరకు తుది ఆదేశాలు వెలువడలేదు.

## కర్నూలులో ఓ వ్యక్తి ఇంట్లో రూ.76 లక్షల నగదు సీజ్!

### అమర్నాథ్‌రెడ్డి అనే వ్యక్తి ఇంట్లో రూ.76 లక్షల నగదు స్వాధీనం

### డబ్బుకు ఎలాంటి ఆధారాలు చూపకపోవడంతో సీజ్

**అక్టోబర్ 31,(ప్రజావినికిడి):**

స్థానిక ఎన్నికల నేపథ్యంలో కర్నూలులో భారీగా నగదు పట్టుబడింది. ఫ్లయింగ్ స్క్వాడ్ అధికారులు నిర్వహించిన సోదాల్లో ఓ వ్యక్తి ఇంట్లో రూ.76 లక్షల నగదును స్వాధీనం చేసుకున్నారు. ఈ ఘటన నగరంలో కలకలం రేపింది.వివరాల్లోకి వెళితే... ఎన్నికల సందర్భంగా పోలీసులు, ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలు విస్తృతంగా తనిఖీలు నిర్వహిస్తున్నాయి. ఇందులో భాగంగా కర్నూలు నగరంలోని నాగిరెడ్డి రెవెన్యూ కాలనీలో అధికారులు సోదాలు చేపట్టారు. ఈ క్రమంలో అమర్నాథ్‌రెడ్డి అనే వ్యక్తి ఇంట్లో రూ.76 లక్షల నగదును గుర్తించారు.అంత పెద్ద మొత్తంలో ఉన్న డబ్బుకు సంబంధించి ఎలాంటి ఆధారాలు, పత్రాలు చూపించకపోవడంతో అధికారులు ఆ నగదును సీజ్ చేశారు. పట్టుబడిన అమర్నాథ్‌రెడ్డి... 27వ వార్డు వైసీపీ అభ్యర్థి బెల్లం మహేశ్వర్‌రెడ్డికి స్నేహితుడిగా పోలీసులు భావిస్తున్నారు. దీంతో ఈ నగదు ఎన్నికల్లో పంపిణీ చేసేందుకు ఉద్దేశించిందా అనే కోణంలో అధికారులు విచారణ జరుపుతున్నారు.

## స్టార్‌లింక్ నియంత్రణ మస్క్ చేతుల్లో ఉండకూడదు..

**నోబెల్ గ్రహీత కీలక వ్యాఖ్యలు**

**స్టార్‌లింక్ నియంత్రణ మస్క్ నుంచి తప్పించాలని క్రుగ్‌మన్ వ్యాఖ్య**

**జాతీయ భద్రతపై ప్రైవేటు వ్యక్తుల నిర్ణయాలు ప్రభావం చూపకూడదని అభిప్రాయం**

**కీలక సాంకేతిక వ్యవస్థలపై ప్రభుత్వ నియంత్రణ అవసరమని క్రుగ్‌మన్ వాదన**

**ఉక్రెయిన్ యుద్ధంలో స్టార్‌లింక్ కీలక పాత్ర**

**డ్రోన్ల నిర్వహణ, సైనిక సమాచారానికి ఉపగ్రహ ఇంటర్నెట్ వినియోగం**

**అక్టోబర్ 31,(ప్రజావినికిడి):**

ప్రపంచ కుబేరుడు, స్పేస్ఎక్స్ అధినేత ఎలాన్ మస్క్ చేతుల్లో ఉన్న స్టార్‌లింక్ నియంత్రణను ఆయన నుంచి తప్పించాలని నోబెల్ బహుమతి గ్రహీత, ప్రముఖ ఆర్థికవేత్త పాల్ క్రుగ్‌మన్ అభిప్రాయపడ్డారు. ఓ ప్రైవేటు వ్యక్తి నిర్ణయాలు ఓ దేశ భద్రతపై ప్రభావం చూపే స్థాయిలో ఉండకూడదని స్పష్టం చేశారు. స్టార్‌లింక్ ఇప్పుడు కేవలం ఇంటర్నెట్ సేవ మాత్రమే కాదని, యుద్ధంలో కీలకమైన సైనిక సాంకేతిక వ్యవస్థగా మారిందని పేర్కొన్నారు.
రష్యా-ఉక్రెయిన్ యుద్ధంలో స్టార్‌లింక్ సేవల ప్రాధాన్యంపై వాల్‌స్ట్రీట్ జర్నల్ ప్రచురించిన కథనం నేపథ్యంలో క్రుగ్‌మన్ ఈ వ్యాఖ్యలు చేశారు. ఉక్రెయిన్ సైన్యం స్టార్‌లింక్ సేవలను ఎప్పుడు? ఎలా? ఉపయోగించాలనే విషయంలో మస్క్ తీసుకునే నిర్ణయాలు యుద్ధంపై నేరుగా ప్రభావం చూపుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. ఇలాంటి కీలక నిర్ణయాలు వ్యాపారవేత్తల చేతుల్లో కాకుండా ప్రభుత్వాల పరిధిలో ఉండాలని పేర్కొన్నారు.
2022లో రష్యా ఉక్రెయిన్‌పై దాడి చేసిన తర్వాత అక్కడి కమ్యూనికేషన్ వ్యవస్థలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. ఆ సమయంలో స్టార్‌లింక్ ద్వారా ఆసుపత్రులు, ప్రభుత్వ కార్యాలయాలు, విద్యుత్ కేంద్రాలకు ఇంటర్నెట్ సదుపాయం అందింది. ఆ తర్వాత ఉక్రెయిన్ సైన్యం డ్రోన్ల నిర్వహణకు, యుద్ధరంగంలో సమాచార మార్పిడికి ఈ వ్యవస్థను ఉపయోగించడం ప్రారంభించింది. దీంతో స్టార్‌లింక్ ఉక్రెయిన్ రక్షణలో కీలక పాత్ర పోషిస్తోంది.
అయితే, స్టార్‌లింక్‌ను ప్రమాదకర దాడుల కోసం ఉపయోగించడానికి అనుమతి లేదని మస్క్ వాదిస్తున్నారు. ఉక్రెయిన్ సైన్యం సేవా నిబంధనలను ఉల్లంఘించి దాడులకు ఉపయోగిస్తోందని ఆరోపించారు. పౌర అవసరాల కోసం అందించే స్టార్‌లింక్, సైనిక అవసరాల కోసం రూపొందించిన స్టార్‌షీల్డ్ వేర్వేరు సేవలని కూడా ఆయన స్పష్టం చేశారు. స్టార్‌షీల్డ్ వినియోగంపై అమెరికా ప్రభుత్వానిదే నియంత్రణ అని పేర్కొన్నారు.
ఉక్రెయిన్ సైన్యం స్టార్‌లింక్‌పై అధికంగా ఆధారపడటం ఆ దేశానికి బలంతో పాటు బలహీనతగా కూడా మారిందని క్రుగ్‌మన్ అభిప్రాయపడ్డారు. జాతీయ భద్రతకు కీలకమైన వ్యవస్థపై నిర్ణయాధికారం ఒక్క వ్యక్తి చేతుల్లో ఉండటం సరికాదని, ప్రభుత్వం ఈ విషయంలో జోక్యం చేసుకోవాలని సూచించారు.

## చలి మొదలవుతోంది.

**. రోజువారీ అలవాట్లలో ఈ 7 మార్పులు చేసుకోండి!**

**చలికాలంలోనూ తగినంత నీళ్లు తాగాలంటున్న నిపుణులు**

**వ్యాయామ సమయాన్ని వాతావరణానికి అనుగుణంగా మార్చుకుంటే మేలు**

**చర్మానికి మాయిశ్చరైజర్, పెదాలకు లిప్ బామ్ వాడితే బెటర్**

**కాలానుగుణ కూరగాయలు, ప్రొటీన్లు తీసుకోవాలని సూచన**

**అక్టోబర్ 31,(ప్రజావినికిడి):**

ఉష్ణోగ్రతలు క్రమంగా తగ్గుతున్నాయి. చల్లని ఉదయాలు, పొడి వాతావరణం మన దినచర్యపై ప్రభావం చూపుతున్నాయి. చలిగా ఉందని వ్యాయామం మానేయడం, నీళ్లు తాగడం తగ్గించడం, చర్మ సంరక్షణను పట్టించుకోకపోవడం వంటివి ఈ కాలంలో ఎదురయ్యే సాధారణ సమస్యలు. వాతావరణానికి అనుగుణంగా కొన్ని అలవాట్లను మార్చుకుంటే ఆరోగ్యంగా, హాయిగా ఉండొచ్చు. చలికాలం మొదలవుతున్న వేళ పాటించాల్సిన ఏడు సూచనలు ఇవే.

### 1. తగినన్ని నీళ్లు తాగండి

చలికాలంలో దాహం తక్కువగా వేస్తుంది. దీంతో చాలామంది నీళ్లు తాగడం తగ్గిస్తారు. కానీ శరీరానికి అవసరమైన ద్రవాలు అందడం ముఖ్యం. రోజంతా తగినంత నీరు తాగాలి. గోరువెచ్చని నీరు, చక్కెర కలపని హెర్బల్ టీ, సూప్‌లు కూడా శరీరానికి ద్రవాలను అందిస్తాయి.

### 2. వ్యాయామ సమయాన్ని మార్చుకోండి

చల్లని ఉదయాల్లో వ్యాయామం చేయడం కష్టంగా అనిపించవచ్చు. అంతమాత్రాన శారీరక శ్రమను పూర్తిగా మానేయకూడదు. ఉదయం బదులు మధ్యాహ్నం లేదా సాయంత్రం ఎక్సర్‌సైజ్ చేయొచ్చు. ఇంట్లోనే యోగా, బలాన్ని పెంచే వ్యాయామాలు, డ్యాన్స్ చేయవచ్చు. బయట వ్యాయామం చేసేవారు వెచ్చటి దుస్తులు ధరించి, ముందుగా వార్మప్ చేయాలి.

### 3. చర్మ సంరక్షణపై శ్రద్ధ పెట్టండి

చల్లని గాలి, పొడి వాతావరణం వల్ల చర్మం పొడిబారడం, దురద, పెదాలు పగలడం వంటి సమస్యలు రావచ్చు. సున్నితమైన క్లెన్సర్ ఉపయోగించాలి. స్నానం చేసిన తర్వాత మాయిశ్చరైజర్ రాసుకోవాలి. పెదాలకు లిప్ బామ్ ఉపయోగించాలి. మరీ వేడిగా ఉన్న నీటితో స్నానం చేయడం తగ్గించాలి. పగటిపూట సన్‌స్క్రీన్ వాడటం కొనసాగించాలి.

### 4. కాలానుగుణ ఆహారాన్ని తీసుకోండి

చలికాలంలో లభించే క్యారెట్, పాలకూర, పచ్చిబఠానీ, కాలీఫ్లవర్ వంటి కూరగాయలను ఆహారంలో చేర్చుకోవాలి. వీటితో సూప్‌లు, పప్పు వంటకాలు చేసుకోవచ్చు. గుడ్లు, చేపలు, చికెన్, బీన్స్, పప్పుధాన్యాల వంటి ప్రొటీన్లు అందించే ఆహారాన్ని కూడా తీసుకోవాలి. దీంతో భోజనం సమతులంగా ఉంటుంది.

### 5. నిద్ర వేళలను క్రమబద్ధంగా ఉంచుకోండి

చలికాలంలో ఉదయాన్నే నిద్ర లేవడం కష్టంగా అనిపించవచ్చు. అయినా ప్రతిరోజూ ఒకే సమయానికి నిద్రపోవడం, మేల్కొనడం అలవాటు చేసుకోవాలి. పగటిపూట కొంతసేపు సహజమైన వెలుతురులో గడపడం కూడా నిద్ర-మేల్కొనే సమయాల క్రమాన్ని కొనసాగించేందుకు ఉపయోగపడుతుంది.

### 6. పొరలుగా దుస్తులు ధరించండి

ఉదయం, మధ్యాహ్నం ఉష్ణోగ్రతల్లో తేడా ఉండొచ్చు. అందుకే ఒకే మందపాటి దుస్తులకు బదులుగా అవసరాన్ని బట్టి తీసేయడానికి, వేసుకోవడానికి వీలుగా పొరలుగా దుస్తులు ధరించాలి. ఉదయాన్నే ప్రయాణించే వారు, రాత్రి ఆలస్యంగా ఇంటికి చేరుకునేవారు స్వెటర్ లేదా జాకెట్ వెంట ఉంచుకోవాలి. చిన్నపిల్లలు, వృద్ధులు చలి నుంచి అదనపు రక్షణ పొందేలా చూసుకోవాలి.

### 7. గాలి నాణ్యతను పరిశీలించండి

చలికాలంలో ఢిల్లీ-ఎన్‌సీఆర్ సహా కాలుష్యం ఎక్కువగా ఉండే ప్రాంతాల్లో గాలి నాణ్యత మరింత దిగజారవచ్చు. అందుకే బయట నడకకు లేదా పరుగు కోసం వెళ్లే ముందు స్థానిక ఎయిర్ క్వాలిటీ ఇండెక్స్ (ఏక్యూఐ)ను పరిశీలించాలి. కాలుష్య స్థాయులు ఎక్కువగా ఉంటే ఇంట్లోనే వ్యాయామం చేయడం మంచిది. ముఖ్యంగా శ్వాసకోశ, గుండె సంబంధిత సమస్యలు ఉన్నవారు ఈ విషయంలో మరింత జాగ్రత్తగా ఉండాలి.

## స్థానిక ఎన్నికల్లో చంద్రబాబు దుర్మార్గాలు చేస్తున్నారు : పేర్ని నాని

**అక్టోబర్ 31,(ప్రజావినికిడి):**

మున్సిపల్ ఎన్నికలు జరగనున్న వేళ ఆంధ్రప్రదేశ్‌లో రాజకీయ వాతావరణం వేడెక్కింది. అధికార, విపక్షాల మధ్య మాటల యుద్ధం తీవ్రస్థాయికి చేరింది. ఈ క్రమంలో, స్థానిక సంస్థల ఎన్నికల్లో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయకత్వంలోని అధికార కూటమి దుర్మార్గాలకు పాల్పడుతోందని వైసీపీ నేత, మాజీ మంత్రి పేర్ని నాని తీవ్ర ఆరోపణలు చేశారు.
మచిలీపట్నంలో మీడియాతో ఆయన మాట్లాడుతూ... తప్పుడు మార్గాల్లో ఏకగ్రీవాలు సాధించి, కూటమి బలంగా ఉందని చూపించుకునేందుకు ప్రయత్నిస్తున్నారని విమర్శించారు. "రాష్ట్రంలో అరాచక పాలన సాగుతోంది.

చంద్రబాబే అన్నీ గెలిచారని బిల్డప్ ఇచ్చుకోవడం కోసమే ఈ దుర్మార్గాలు చేస్తున్నారు. స్థానిక ఎన్నికల్లో ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తున్నారు" అని పేర్ని నాని మండిపడ్డారు. బీసీ కుల గణన చేపట్టకుండా, ఓట్లు తక్కువగా ఉన్నాయని చూపిస్తూ రిజర్వేషన్లలో అన్యాయం చేస్తున్నారని ఆరోపించారు. పలు మండలాల్లో దళితులకు ఎంపీపీ సీట్లు రిజర్వ్ చేయలేదని విమర్శించారు.
రాష్ట్రవ్యాప్తంగా పలుచోట్ల టీడీపీ, వైసీపీ శ్రేణుల మధ్య ఘర్షణలు జరుగుతున్న నేపథ్యంలో పేర్ని నాని వ్యాఖ్యలు ప్రాధాన్యత సంతరించుకున్నాయి. ఓటర్లను ప్రలోభాలకు గురిచేస్తూ, బెదిరింపులకు పాల్పడుతున్నారని వైసీపీ నేతలు అధికార పార్టీపై ఆరోపణలు చేస్తున్నారు. మరోవైపు, వైసీపీ నేతలే హింసను ప్రేరేపిస్తున్నారని టీడీపీ ఎదురుదాడి చేస్తోంది. ఇదిలా ఉండగా, మున్సిపల్ ఎన్నికల పోలింగ్ ప్రక్రియకు అధికారులు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు.

# భారత క్రికెట్‌కు వైభవ్ సూర్యవంశీ మంచి పెట్టుబడి!

### - యువ ఆటగాడిపై దిగ్గజ క్రికెటర్ సనత్ జయసూర్య ప్రశంసలు.. సహజసిద్ధమైన ఆటకు స్వేచ్ఛనివ్వాలని సూచన

టీమిండియా యువ క్రికెట్ సంచలనం వైభవ్ సూర్యవంశీపై శ్రీలంక క్రికెట్ దిగ్గజం సనత్ జయసూర్య ప్రశంసల వర్షం కురిపించారు. కేవలం 15 ఏళ్ల వయసులోనే తన అద్భుతమైన బ్యాటింగ్‌తో క్రికెట్ ప్రపంచం దృష్టిని ఆకర్షిస్తున్న వైభవ్ భారత క్రికెట్ భవిష్యత్తుకు మంచి పెట్టుబడి అని అభివర్ణించారు. అతడిపై ఒత్తిడి పెంచకుండా సహజసిద్ధమైన ఆటతీరుతో ఆడేందుకు అవకాశం కల్పించాలని సూచించారు. ఇండియన్ సాఫ్ట్‌బాల్ క్రికెట్ లీగ్‌లో ముంబై రాయల్స్, మహారాష్ట్ర సూపర్ స్ట్రైకర్స్ జట్ల జెర్సీ ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొన్న జయసూర్య మీడియాతో మాట్లాడారు. వైభవ్ ఇంకా ఎంతోకాలం క్రికెట్ ఆడాలని, తన ప్రతిభను మరింతగా మెరుగుపరుచుకోవాలని ఆకాంక్షించారు. చిన్న వయసులోనే అద్భుతమైన ఆటతీరుతో ఆకట్టుకుంటున్న అతడికి తగిన ప్రోత్సాహం అందిస్తే భారత క్రికెట్‌కు ఎంతో ప్రయోజనం చేకూరుతుందని పేర్కొన్నారు.

**అభిషేక్ శర్మపై ప్రశంసలు**

టీమిండియా యువ ఆటగాడు అభిషేక్ శర్మను కూడా జయసూర్య ప్రశంసించారు. అతడు సమర్థవంతమైన ఆల్‌రౌండర్ అని, మైదానంలో ఎక్కడైనా తన ప్రతిభను ప్రదర్శించగలడని కొనియాడారు. భారత జట్టులో ప్రతిభావంతులైన ఆటగాళ్లకు కొదవలేదని అన్నారు. ఇంగ్లండ్‌తో ట్రై సిరీస్ ఫైనల్‌లో పాకిస్థాన్‌తో తలపడనున్న శ్రీలంక జట్టుకు ఈ ప్రదర్శనలు ఆత్మవిశ్వాసాన్ని ఇస్తాయని ఆశాభావం వ్యక్తం చేశారు. వైట్‌బాల్ క్రికెట్‌లో బ్యాటర్ల ఆధిపత్యం పెరగడాన్ని స్వాగతించారు. ఇటీవల ఇంగ్లండ్‌పై 430 పరుగుల లక్ష్యాన్ని శ్రీలంక ఛేదించడం క్రికెట్‌లో పెరుగుతున్న బ్యాటింగ్ సామర్థ్యానికి నిదర్శనమని పేర్కొన్నారు.

# పాక్ ప్రధాని షరీఫ్‌పై నెటిజన్ల ట్రోల్స్!

### • ఆరు ఓవర్ల మ్యాచ్ విజయానికే ఇంత హడావుడా? సోషల్ మీడియాలో వ్యంగ్య వ్యాఖ్యలు

పాకిస్థాన్ ప్రధాని షహబాజ్ షరీఫ్ సోషల్ మీడియాలో నెటిజన్ల ట్రోలింగ్‌కు గురయ్యారు. భారత్‌తో జరిగిన హాంకాంగ్ సిక్సెస్ క్రికెట్ టోర్నీ మ్యాచ్‌లో పాకిస్థాన్ జట్టు విజయం సాధించడంతో ఆయన చేసిన వ్యాఖ్యలు చర్చనీయాంశంగా మారాయి. ఈ విజయంపై షరీఫ్ హర్షం వ్యక్తం చేస్తూ పాకిస్థాన్ క్రికెట్ జట్టుకు అభినందనలు తెలిపారు. జట్టు ఆటతీరును ప్రశంసించడంతో పాటు పాకిస్థాన్ క్రికెట్ బోర్డు ఛైర్మన్ మొహ్సిన్ నఖ్వీని కూడా అభినందించారు. అయితే ప్రధాని స్పందనపై సామాజిక మాధ్యమాల్లో భిన్నమైన అభిప్రాయాలు వ్యక్తమయ్యాయి. హాంకాంగ్ సిక్సెస్ అనేది సాధారణ క్రికెట్ మ్యాచ్‌లకు భిన్నంగా ఆరు ఓవర్లపాటు జరిగే ప్రత్యేక టోర్నమెంట్ అని, ఇందులో సాధించిన విజయానికి ఇంతటి ప్రాధాన్యత ఇవ్వడం ఏమిటంటూ పలువురు నెటిజన్లు వ్యంగ్యంగా వ్యాఖ్యానించారు. అంతర్జాతీయ స్థాయి ప్రధాన క్రికెట్ మ్యాచ్‌ల విజయాలతో పోల్చుతూ షరీఫ్ స్పందనను ఎగతాళి చేశారు. మరికొందరు పాకిస్థాన్ జట్టు విజయాన్ని అభినందించడంలో తప్పులేదని అభిప్రాయపడ్డారు. మొత్తంగా భారత్‌పై పాకిస్థాన్ సాధించిన విజయం కంటే ప్రధాని షరీఫ్ చేసిన వ్యాఖ్యలే సామాజిక మాధ్యమాల్లో ఎక్కువ చర్చకు దారితీశాయి.

# సంజును తప్పించకుండానే వైభవ్‌కు ఛాన్స్!

### దినేశ్ కార్తీక్ మాస్టర్ ప్లాన్.. అభిషేక్ శర్మకు విశ్రాంతి ఇవ్వాలని సూచన

భారత్, న్యూజిలాండ్ మధ్య జరుగుతున్న ఐదు టీ20ల సిరీస్‌లో చివరి మ్యాచ్‌కు ముందు టీమిండియా తుది జట్టు ఎంపిక ఆసక్తికరంగా మారింది. ఇప్పటికే 3-1తో సిరీస్‌ను కైవసం చేసుకున్న భారత జట్టు చివరి మ్యాచ్‌లోనూ విజయం సాధించి సిరీస్‌ను ఘనంగా ముగించాలని భావిస్తోంది. అయితే యువ సంచలనం వైభవ్ సూర్యవంశీకి మరో అవకాశం కల్పించాలా? సీనియర్ ఆటగాడు సంజు శాంసన్‌ను కొనసాగించాలా? అనే చర్చ క్రికెట్ వర్గాల్లో జోరుగా సాగుతోంది. ఈ నేపథ్యంలో భారత మాజీ క్రికెటర్ దినేశ్ కార్తీక్ ఆసక్తికరమైన సూచన చేశారు. వైభవ్ సూర్యవంశీని తుది జట్టులోకి తీసుకోవాలంటే సంజు శాంసన్‌ను తప్పించాల్సిన అవసరం లేదని, అభిషేక్ శర్మకు విశ్రాంతి కల్పించి వైభవ్‌కు అవకాశం ఇవ్వవచ్చని అభిప్రాయపడ్డారు. ప్రతిసారీ వైభవ్‌కు అవకాశం కల్పించే అంశం వచ్చినప్పుడు సంజు శాంసన్‌నే ఎందుకు తప్పించాలనే ప్రశ్నను ఆయన లేవనెత్తారు. సిరీస్ ఇప్పటికే భారత్ సొంతం కావడంతో చివరి మ్యాచ్‌లో ఆటగాళ్లకు విశ్రాంతి కల్పిస్తూ కొత్త కూర్పులను పరీక్షించవచ్చని సూచించారు.

**అర్ష్‌దీప్‌కు విశ్రాంతి.. యువ బౌలర్లకు అవకాశం**

బౌలింగ్ విభాగంలోనూ మార్పులు చేయవచ్చని కార్తీక్ పేర్కొన్నారు. అక్షర్ పటేల్‌ను జట్టులో కొనసాగిస్తూ, ఈ సిరీస్‌లో అద్భుతంగా రాణించిన అర్ష్‌దీప్ సింగ్‌కు విశ్రాంతి ఇవ్వవచ్చన్నారు. అతడి స్థానంలో మయాంక్ యాదవ్, ప్రిన్స్ యాదవ్ వంటి యువ ఆటగాళ్లకు అవకాశం కల్పించాలని సూచించారు. పరిస్థితులకు అనుగుణంగా అదనపు స్పిన్నర్‌ను పరీక్షించడం కూడా ఉపయోగకరంగా ఉంటుందని అభిప్రాయపడ్డారు. మరోవైపు, వైభవ్ సూర్యవంశీ గత మ్యాచ్‌ల్లో చూపిన దూకుడైన బ్యాటింగ్ అభిమానుల్లో అంచనాలను పెంచింది. మూడో టీ20లో 19 బంతుల్లో 45 పరుగులు చేసి తన సత్తా చాటాడు. గాయంతో దూరమైన ఇషాన్ కిషన్ తిరిగి జట్టులోకి రావడంతో నాలుగో మ్యాచ్‌లో వైభవ్‌కు చోటు దక్కలేదు. ఈ నేపథ్యంలో చివరి టీ20లో అతడికి అవకాశం లభిస్తుందా? అన్నది ఆసక్తికరంగా మారింది. కార్తీక్ సూచించిన మార్పులను జట్టు యాజమాన్యం పరిశీలిస్తుందా? అనేది మ్యాచ్‌లో తుది జట్టు ప్రకటనతో తేలనుంది.

# హార్దిక్ పాండ్య కోసం భారీ ట్రేడ్ డీల్!

### • శివమ్ దూబె, ఆయుశ్ మాత్రేను కోరుతున్న ముంబై ఇండియన్స్?.. సీఎస్కేకు అశ్విన్ కీలక సూచనలు

చెన్నై: ఐపీఎల్‌లో ఆటగాళ్ల ట్రేడింగ్‌పై ఇప్పటి నుంచే ఆసక్తికరమైన చర్చ మొదలైంది. ముఖ్యంగా భారత స్టార్ ఆల్‌రౌండర్ హార్దిక్ పాండ్యను ముంబై ఇండియన్స్ నుంచి చెన్నై సూపర్ కింగ్స్‌కు తీసుకురావాలనే ఊహాగానాలు క్రికెట్ వర్గాల్లో చర్చనీయాంశంగా మారాయి. ఈ నేపథ్యంలో టీమిండియా మాజీ స్పిన్నర్ రవిచంద్రన్ అశ్విన్ చేసిన వ్యాఖ్యలు మరింత ఆసక్తిని రేకెత్తిస్తున్నాయి. హార్దిక్ పాండ్య వంటి విలువైన ఆటగాడిని జట్టులోకి తీసుకోవాలంటే చెన్నై సూపర్ కింగ్స్ భారీ మూల్యం చెల్లించాల్సి ఉంటుందని అశ్విన్ అభిప్రాయపడ్డాడు. ముఖ్యంగా శివమ్ దూబెతో పాటు యువ ఆటగాడు ఆయుశ్ మాత్రేను కూడా ట్రేడ్‌లో భాగంగా ఇవ్వాల్సి రావచ్చని పేర్కొన్నాడు. హార్దిక్ సేవలు పొందాలంటే ముంబై ఇండియన్స్ కోరే ఆటగాళ్ల విషయంలో సీఎస్కే సిద్ధంగా ఉండాలని సూచించాడు.

**దూబెతో పాటు యువ ఆటగాడిపైనా కన్ను!**

చెన్నై జట్టులో శివమ్ దూబె కీలక బ్యాటర్‌గా కొనసాగుతున్నాడు. ముఖ్యంగా స్పిన్ బౌలింగ్‌ను సమర్థంగా ఎదుర్కొంటూ భారీ షాట్లు ఆడగల సామర్థ్యం అతడి సొంతం. మరోవైపు యువ ఆటగాడు ఆయుశ్ మాత్రే భవిష్యత్తులో జట్టుకు ఉపయోగపడే ప్రతిభావంతుడిగా గుర్తింపు పొందుతున్నాడు. ఇలాంటి ఇద్దరు ఆటగాళ్లను వదులుకోవడం సీఎస్కేకు అంత సులభమైన విషయం కాదు. అయితే హార్దిక్ వంటి ఆల్‌రౌండర్ జట్టులో ఉంటే బ్యాటింగ్, బౌలింగ్ విభాగాల్లో సమతూకం పెరుగుతుందని క్రికెట్ విశ్లేషకుల అభిప్రాయం.

**ఇతర ఆటగాళ్లతోనూ ప్రత్యామ్నాయ ప్రతిపాదనలు**

హార్దిక్ పాండ్య ట్రేడ్ వ్యవహారంలో మరో ప్రత్యామ్నాయంగా శివమ్ దూబె, నాథన్ ఎల్లిస్, ఉర్విల్ పటేల్ వంటి ఆటగాళ్లను కలిపి ప్రతిపాదించే అవకాశాన్ని కూడా అశ్విన్ ప్రస్తావించినట్లు కథనం పేర్కొంది. అలాగే హార్దిక్‌తో పాటు దీపక్ చాహర్‌ను కూడా తీసుకునే అంశాన్ని పరిశీలించవచ్చనే అభిప్రాయాన్ని వెల్లడించాడు. దీంతో ఈ ట్రేడ్ వ్యవహారం ఐపీఎల్ అభిమానుల్లో ఆసక్తిని పెంచుతోంది. అయితే హార్దిక్ పాండ్య జట్టు మార్పుపై ఇప్పటివరకు ముంబై ఇండియన్స్ లేదా చెన్నై సూపర్ కింగ్స్ నుంచి ఎలాంటి అధికారిక ప్రకటన వెలువడలేదు. అశ్విన్ చేసినవి ప్రతిపాదనలు, క్రికెట్ విశ్లేషణలో భాగమైన అభిప్రాయాలు మాత్రమే. నిజంగా ఈ ట్రేడ్ కార్యరూపం దాల్చుతుందా? సీఎస్కే కీలక ఆటగాళ్లను వదులుకుంటుందా? అన్నది వేచి చూడాలి.

# భారత మహిళల క్రికెట్‌కు స్వర్ణోత్సవం

### - తొలి టెస్టు మ్యాచ్‌కు 50 ఏళ్లు.. చరిత్రను గుర్తుచేసిన బీసీసీఐ

**బెంగళూరు, అక్టోబర్ 31:** భారత మహిళల క్రికెట్ చరిత్రలో అక్టోబర్ 31 చిరస్మరణీయమైన రోజు. సరిగ్గా 50 ఏళ్ల క్రితం 1976 అక్టోబర్ 31న బెంగళూరులోని ఎం. చిన్నస్వామి స్టేడియం వేదికగా భారత మహిళల జట్టు వెస్టిండీస్‌తో తన తొలి అధికారిక టెస్టు మ్యాచ్ ఆడింది. ఈ చారిత్రక ఘట్టానికి ఐదు దశాబ్దాలు పూర్తయిన సందర్భంగా భారత క్రికెట్ నియంత్రణ మండలి (బీసీసీఐ) ప్రత్యేకంగా స్పందించింది. అప్పటి మధుర జ్ఞాపకాలను గుర్తుచేస్తూ సామాజిక మాధ్యమాల్లో ప్రత్యేక పోస్టును విడుదల చేసింది. అలాగే భారత మహిళల జట్టుకు నాయకత్వం వహించిన మాజీ కెప్టెన్లను సత్కరించింది. ఆ తొలి టెస్టులో 17 ఏళ్ల యువ లెగ్ స్పిన్నర్ శుభాంగి కులకర్ణి తన అరంగేట్రంలోనే అద్భుత ప్రదర్శన చేసింది. ఐదు వికెట్లు పడగొట్టి వెస్టిండీస్ జట్టును 274 పరుగులకే పరిమితం చేయడంలో కీలక పాత్ర పోషించింది. మరోవైపు భారత కెప్టెన్ శాంతా రంగస్వామి తన బ్యాటింగ్‌తో ప్రత్యేక గుర్తింపు పొందారు. వెస్టిండీస్ బౌలర్ ప్యాట్రిషియా విటేకర్ బౌలింగ్‌లో భారీ సిక్స్ బాదారు. అంతర్జాతీయ క్రికెట్‌లో భారత మహిళా క్రికెటర్ సాధించిన తొలి సిక్స్‌గా ఇది చరిత్రలో నిలిచిపోయింది. భారత్ 269/6 స్కోరు వద్ద తొలి ఇన్నింగ్స్‌ను డిక్లేర్ చేసి విజయం కోసం ప్రయత్నించినప్పటికీ, చివరి రోజు ఆట ఆలస్యంగా ప్రారంభం కావడంతో మ్యాచ్ డ్రాగా ముగిసింది.

**ఎన్నో కష్టాలను అధిగమించి.. ప్రపంచ స్థాయికి**

నాటి నుంచి నేటి వరకు భారత మహిళల క్రికెట్ ఎన్నో మైలురాళ్లను అధిగమించింది. ప్రారంభ దశలో పరిమిత వసతులు, ఆర్థిక ఇబ్బందులు, తగిన గుర్తింపు లేకపోవడం వంటి సవాళ్లను ఎదుర్కొంటూ మహిళా క్రికెటర్లు ఆటను కొనసాగించారు. వారి కృషి, పట్టుదలతోనే నేడు భారత మహిళల క్రికెట్ ప్రపంచ స్థాయిలో ప్రత్యేక గుర్తింపు పొందుతోంది. హర్మన్‌ప్రీత్ కౌర్, స్మృతి మంధాన, షఫాలీ వర్మ, జెమీమా రోడ్రిగ్స్ వంటి స్టార్ క్రీడాకారిణులు తమ ప్రతిభతో కోట్లాది మంది అభిమానులను సంపాదించుకున్నారు. బీసీసీఐ కాంట్రాక్టులు, మహిళల ప్రీమియర్ లీగ్ (డబ్ల్యూపీఎల్), ప్రకటనల ద్వారా నేటి క్రీడాకారిణులకు మరిన్ని అవకాశాలు లభిస్తున్నాయి.

**లార్డ్స్ మైదానంలోనూ చారిత్రక విజయం**

మహిళల క్రికెట్ ప్రస్థానంలో మరో కీలక ఘట్టం లార్డ్స్ మైదానంలో చోటుచేసుకుంది. క్రికెట్‌కు పుట్టినిల్లుగా పేరొందిన లార్డ్స్‌లో తొలిసారిగా జరిగిన మహిళల టెస్టు మ్యాచ్‌లో భారత్ ఇంగ్లండ్‌పై 270 పరుగుల భారీ తేడాతో విజయం సాధించింది. ఈ విజయం ప్రపంచ క్రికెట్‌లో భారత మహిళా జట్టు సత్తాను చాటింది. ఐదు దశాబ్దాల క్రితం తొలి టెస్టుతో ప్రారంభమైన ప్రయాణం నేడు అంతర్జాతీయ స్థాయిలో ఎన్నో విజయాలకు బాటలు వేసింది. ఈ స్వర్ణోత్సవం సందర్భంగా నాటి మహిళా క్రికెటర్ల త్యాగాలు, పోరాటం, అంకితభావాన్ని క్రికెట్ అభిమానులు గుర్తుచేసుకుంటున్నారు.

ప్రజా వినికిడి
మా అక్షరం-మీ ఆయుధం
తెలుగు దినపత్రిక



# ద్వంద్వ ప్రమాణాలపై అనుపమ ఆవేదన

యంగ్ హీరోయిన్ అనుపమ పరమేశ్వరన్ సోషల్ మీడియాలో పెట్టిన ఒక ఎమోషనల్ పోస్ట్ ప్రస్తుతం చర్చనీయాంశంగా మారింది. మనుషుల ప్రవర్తనలోని ద్వంద్వ ప్రమాణాలపై ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. ఎవరి పేరునూ నేరుగా ప్రస్తావించనప్పటికీ, ఆమె వ్యాఖ్యలు నెట్టింట వైరల్ అవుతున్నాయి.“ఒకప్పుడు మిమ్మల్ని తప్పు చేసినట్టు భావించేలా చేసిన పనులే, పాత్రలు తారుమారైనప్పుడు సర్వసాధారణంగా మారడం విచిత్రంగా ఉంటుంది“ అంటూ తన ఇన్‌స్టాగ్రామ్ స్టోరీలో అనుపమ పేర్కొన్నారు. సంతోషంగా ఉండటం, ఇష్టమైన వారిని మెచ్చుకోవడం వంటి చిన్న చిన్న విషయాలను కూడా తప్పుగా చిత్రీకరించారని, పదేపదే వివరణలు ఇచ్చుకునేలా చేసి, క్షమాపణలు చెప్పే స్థితికి నెట్టారని ఆమె వాపోయారు.

అయితే, అవే పనులను ఇప్పుడు ఇతరులు ఎలాంటి మొహమాటం లేకుండా బహిరంగంగా చేస్తున్నారని, దీన్నిబట్టి “సమస్య మనం ఏం చేశామన్నది కాదు, అది ఎవరు చేశారన్నదే ముఖ్యం“ అని తనకు అర్థమైందని ఆమె తెలిపారు.ఈ సందర్భంగా తన ఫాలోవర్స్‌కు కూడా అనుపమ ఒక విజ్ఞప్తి చేశారు. ఎవరి కామెంట్‌కు రిప్లై ఇచ్చానో పోల్చి చూస్తూ తనకు ట్యాగ్‌లు, మెసేజ్‌లు పెట్టవద్దని కోరారు. “నాకు సోషల్ మీడియాకు అతీతంగా సొంత బాధ్యతలు, పోరాటాలు ఉన్నాయి. ఒత్తిడి కోసం ఆన్‌లైన్‌లో నటిస్తూ బతకలేను“ అని ఆమె స్పష్టం చేశారు. కొద్ది రోజుల క్రితం ఒక ప్రేమ వ్యవహారం వల్ల మానసిక ప్రశాంతత కోల్పోయానని చెప్పిన అనుపమ, ఇప్పుడు ఈ పోస్ట్ పెట్టడంతో ఇది ఎవరిని ఉద్దేశించిందనే చర్చ జరుగుతోంది.

## ‘ఆర్‌సీ17‘లో చరణ్ సరసన తెలుగమ్మాయి?.. ఎవరీ సాత్విక వీరవల్లి?

మెగాపవర్ స్టార్ రామ్ చరణ్, క్రియేటివ్ డైరెక్టర్ సుకుమార్ కలయికలో ‘రంగస్థలం’ వంటి ఇండస్ట్రీ హిట్ తర్వాత రాబోతున్న పాన్ ఇండియా చిత్రం ‘ఆర్‌సీ17‘పై అంచనాలు ఆకాశాన్నంటుతున్నాయి. మైత్రీ మూవీ మేకర్స్ ప్రతిష్ఠాత్మకంగా నిర్మిస్తున్న ఈ భారీ ప్రాజెక్ట్ ముహూర్తపు పూజా కార్యక్రమాలు నవంబర్ 1న వైభవంగా జరగనున్నాయి. సినిమా సెట్స్‌పైకి వెళ్లేందుకు సర్వం సిద్ధమవుతున్న ఈ తరుణంలో చిత్ర కథానాయిక ఎంపిక టాలీవుడ్‌లో హాట్ టాపిక్‌గా మారింది. ఈ రేసులో ఎందరో ప్రముఖ నటీమణులను వెనక్కి నెట్టి, అమెరికాలో పుట్టి పెరిగిన తెలుగమ్మాయి సాత్విక వీరవల్లికి అవకాశం దక్కినట్లు బలమైన ప్రచారం జరుగుతోంది.‘ఆర్‌సీ17‘ ప్రకటన వెలువడిన నాటి నుంచే హీరోయిన్ ఎవరనే దానిపై అనేక ఊహాగానాలు వినిపించాయి. గతంలో చైల్డ్ ఆర్టిస్ట్‌గా మెప్పించి, ‘ధురంధర్’ సిరీస్‌తో విజయాలు అందుకున్న సారా అర్జున్‌తో పాటు రుక్మిణి వసంత్, అనీత్ పడ్డ, అనస్వర రాజన్ వంటి యువ నటీమణుల పేర్లు ప్రముఖంగా పరిశీలనలో ఉన్నట్లు వార్తలొచ్చాయి. అయితే, దర్శకుడు సుకుమార్ తనదైన శైలిలో కథలోని గ్రామీణ వాతావరణానికి, పాత్రలోని సహజత్వానికి సరిగ్గా సరిపోయే కొత్త ముఖం కోసం అన్వేషించినట్లు తెలుస్తోంది. ఈ క్రమంలోనే ఆయన దృష్టి సాత్విక వీరవల్లిపై పడినట్లు సమాచారం. ఇప్పటికే ఆమె స్క్రీన్ టెస్ట్, నటన పట్ల చిత్ర బృందం సంతృప్తిగా ఉందని, రామ్ చరణ్ సరసన ఆమె ఎంపిక దాదాపు ఖరారైందని ఫిల్మ్‌నగర్ వర్గాలు కోడై కూస్తున్నాయి.

### అందరి దృష్టి సాత్విక వీరవల్లిపైనే!

ప్రస్తుతం అందరి దృష్టిని ఆకర్షిస్తున్న సాత్విక వీరవల్లి బహుముఖ ప్రజ్ఞాశాలి. ఆమె అమెరికాలో జన్మించినప్పటికీ, ఆమె కుటుంబ మూలాలు తమిళనాడులోని చెన్నైకి చెందిన తెలుగు కుటుంబానికి సంబంధించినవి. చదువులో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన సాత్విక, అమెరికాలోని ప్రఖ్యాత యూనివర్సిటీ ఆఫ్ ఇల్లినాయిస్, వాండర్‌బిల్ట్ యూనివర్సిటీల నుంచి ఇంజనీరింగ్ పట్టాలు అందుకున్నారు. విద్యతో పాటు భారతీయ శాస్త్రీయ నృత్యంలోనూ ప్రావీణ్యం సంపాదించారు. నటనపై ఉన్న ఆసక్తితో చిత్రసీమలోకి అడుగుపెట్టిన ఆమె, ఇప్పటికే దర్శకుడు పవన్ సాదినేని దర్శకత్వంలో, ప్రముఖ నటుడు దుల్కర్ సల్మాన్ హీరోగా తెరకెక్కుతున్న ‘ఆకాశంలో ఒక తార’ చిత్రంలో హీరోయిన్‌గా చేస్తున్నారు. తొలి సినిమా విడుదల కాకముందే, రామ్ చరణ్–సుకుమార్ వంటి భారీ పాన్–ఇండియా కాంబినేషన్‌లో అవకాశం దక్కించుకోవడం సాత్విక కెరీర్‌కు ఒక మైలురాయిగా నిలవనుంది. సుకుమార్ మార్క్ భావోద్వేగాలు, చరణ్ మాస్ స్క్రీన్ ప్రెజెన్స్‌తో రానున్న ఈ చిత్రంలో తెలుగమ్మాయికి అవకాశం దక్కడంపై సినీ ప్రియుల్లో ఆసక్తి నెలకొంది. నవంబర్ 1న జరగనున్న పూజా కార్యక్రమాల్లో కథానాయిక ఎవరనే దానిపై అధికారిక ప్రకటన వెలువడే అవకాశం ఉన్నందున, ఈ వార్తలపై పూర్తి స్పష్టత కోసం మరికొన్ని గంటలు వేచి చూడక తప్పదు

## ‘ఐఫా’లో 12 అవార్డులతో సత్తా చాటిన ‘ధురంధర్’.. ఉత్తమ నటుడిగా రణ్‌వీర్ సింగ్

భారత చలనచిత్ర రంగంలో ప్రతిష్ఠాత్మకంగా భావించే 26వ అంతర్జాతీయ భారత ఫిల్మ్ అకాడమీ (ఐఫా) అవార్డుల ప్రదానోత్సవం అట్టహాసంగా జరిగింది. ఈ వేడుకలో, ఆదిత్య ధర్ దర్శకత్వంలో వచ్చిన స్పై-యాక్షన్ థ్రిల్లర్ ‘ధురంధర్’ చిత్రం తిరుగులేని ఆధిపత్యాన్ని ప్రదర్శించింది. ఏకంగా 12 అవార్డులను కైవసం చేసుకుని ఈ ఏడాది ఐఫాలో అతిపెద్ద విజేతగా నిలిచింది. ఈ చిత్రంలో అద్భుతమైన నటనకు గాను రణ్‌వీర్ సింగ్ ఉత్తమ నటుడిగా అవార్డును గెలుచుకున్నారు. ‘ధురంధర్’ చిత్రానికి ఉత్తమ చిత్రంతో పాటు దర్శకుడిగా ఆదిత్య ధర్‌కు అవార్డు లభించింది. అంతేగాక ఉత్తమ ఒరిజినల్ కథ, ఉత్తమ స్క్రీన్‌ప్లే, ఉత్తమ సంభాషణల విభాగాల్లోనూ ఆదిత్య ధర్ అవార్డులు గెలుచుకోవడం విశేషం. ఇదే చిత్రంలో నటనకు గాను సంజయ్ దత్ ఉత్తమ సహాయ నటుడిగా, అక్షయ్ ఖన్నా ఉత్తమ

ప్రతినాయకుడిగా ఎంపికయ్యారు. ఉత్తమ సంగీత దర్శకుడిగా శశ్వత్ సచ్‌దేవ్‌కు కూడా ‘ధురంధర్’ చిత్రానికే అవార్డు దక్కింది.మరోవైపు ‘సైయారా’ చిత్రంలో అద్భుతమైన నటన కనబరిచిన అనీత్ పడ్డా ఉత్తమ నటి (ప్రధాన పాత్ర) అవార్డును సొంతం చేసుకున్నారు. ‘జాలీ ఎల్ఎల్‌బీ 3’ చిత్రంలో నటనకు హ్యూమా ఖురేషి ఉత్తమ సహాయ నటిగా నిలిచారు. సంగీత విభాగంలో ‘సైయారా’ చిత్రం పలు అవార్డులు గెలుచుకుంది.

ఈ చిత్రంలోని పాటకు ఇర్షాద్ కమిల్ ఉత్తమ గేయ రచయితగా, ఫహీమ్ అబ్దుల్లా ఉత్తమ నేపథ్య గాయకుడిగా, శ్రేయా ఘోషల్ ఉత్తమ నేపథ్య గాయనిగా అవార్డులు అందుకున్నారు.

కాగా, ప్రపంచవ్యాప్తంగా సంచలనం సృష్టించిన ‘అవతార్: ఫైర్ & యాష్’ ఉత్తమ అంతర్జాతీయ చిత్రంగా ఎంపికైంది.

డిజిటల్ విభాగంలోనూ ఆసక్తికర ఫలితాలు వెలువడ్డాయి. షారుఖ్ ఖాన్ తనయుడు ఆర్యన్ ఖాన్ దర్శకత్వం వహించిన ‘ది బాడ్స్ ఆఫ్ బాలీవుడ్’ ఉత్తమ వెబ్ సిరీస్‌గా, ఉత్తమ దర్శకత్వ సిరీస్‌గా రెండు అవార్డులను గెలుచుకుంది.

విమర్శకుల ప్రశంసలు పొందిన ‘పాతాళ్ లోక్ సీజన్ 2’ సిరీస్‌లో నటనకు గాను జైదీప్ అహ్లావత్ ఉత్తమ నటుడిగా, తిలోత్తమ షోమ్ ఉత్తమ నటిగా అవార్డులు అందుకున్నారు.

## సుకేశ్ కేసు: నటి నోరా ఫతేహీకి ఢిల్లీ హైకోర్టు సమన్లు

బాలీవుడ్ నటి, డ్యాన్సర్ నోరా ఫతేహీకి ఢిల్లీ హైకోర్టు సమన్లు జారీ చేసింది. దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించిన సుకేశ్ చంద్రశేఖర్ రూ. 200 కోట్ల మనీలాండరింగ్, దోపిడీ కేసులో ప్రాసిక్యూషన్ తరఫున సాక్షిగా హాజరుకావాలని ఆదేశించింది. నవంబర్ 2న వ్యక్తిగతంగా కోర్టు ముందు హాజరు కావాలని స్పష్టం చేసింది. ఈ కేసుకు సంబంధించి దాఖలు చేసిన మూడో అనుబంధ ఛార్జిషీట్‌లో నోరా ఫతేహీని ప్రాసిక్యూషన్ విట్నెస్ గా చేర్చారు.సీనియర్ అధికారులమంటూ బెదిరింపులకు పాల్పడిన సుకేశ్ చంద్రశేఖర్... 2020–21 మధ్య ఢిల్లీలోని రోహిణి జైలు నుంచే ఓ పెద్ద దోపిడీ రాకెట్‌ను నడిపినట్టు ఆరోపణలు ఎదుర్కొంటున్నాడు. రాన్‌బాక్సీ మాజీ ప్రమోటర్ శివిందర్ మోహన్ సింగ్ భార్య అదితి సింగ్‌ను టార్గెట్ చేసి, జైలులో ఉన్న ఆమె భర్తను విడిపిస్తానని నమ్మించి ఆమె నుంచి దాదాపు రూ. 200 కోట్లు వసూలు చేశాడనే ఆరోపణలు ఆయనపై ఉన్నాయి. ఈ వ్యవహారంపై ఢిల్లీ పోలీసుల ఆర్థిక నేరాల విభాగం విచారణ జరిపి... మహారాష్ట్ర కంట్రోల్ ఆఫ్ ఆర్గనైజ్డ్ క్రైమ్ యాక్ట్ కింద అభియోగాలు నమోదు చేసింది.ఈ కేసు విచారణలో భాగంగా గతంలోనే ఆర్థిక నేరాల విభాగం అధికారులు నోరా ఫతేహీని సుదీర్ఘంగా ప్రశ్నించారు. సీఆర్‌పీసీ సెక్షన్ 164 కింద ఆమె వాంగ్మూలాన్ని కూడా నమోదు చేశారు. తనకు సుకేశ్‌తో నేరుగా పరిచయం లేదని, అతని భార్య లీనా మరియా పాల్ ద్వారానే మాట్లాడానని నోరా అధికారులకు తెలిపారు. 2020 డిసెంబర్‌లో చెన్నైలో జరిగిన ఓ ప్రైవేట్ కార్యక్రమానికి కేవలం వృత్తిపరంగానే హాజరయ్యానని ఆమె వివరించారు.

Printed , Published and Owned by Marepally Ashok , Printed at Dilip Offset Printers, H.NO. 4-110, Durga Nagar, Dilsukhnagar, Hyderabad , Ranga Reddy District -500060 and Published from H. No 18-353/1,Vijaya Nagar Colony, Hajipally Road, Farooq Nagar, Ranga Reddy District — 509216 Telangana State. Editor : Marepally Ashok, RNI.No :TELTEL/2023/85745. E mail id : ashok.laghs123@gmail.com. Cell. No: 8978701613